# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 149 | హైదరాబాద్ | శనివారం 29-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00





11లో

థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు...
45 మంది మృతి

## ప్రపంచంలోనే ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని
# ఆవిష్కరించిన ప్రధాని

- గోవాలో 77 అడుగుల శ్రీరాముడి విగ్రహం
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రాముడి విగ్రహంగా గుర్తింపు
- 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' శిల్పి రామ్ సుతార్ రూపకల్పన
- ఉడిపిలో లక్ష కంఠ గీతా పారాయణంలో పాల్గొన్న ప్రధాని
- ఉడిపి సుపరిపాలన నమూనాను గుర్తు చేసుకున్న మోదీ

11లో





## గ్రామ పంచాయతీ
# ఎన్నికలు..

### రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారు

- డిసెంబర్ 1 నుంచి ఒక్కో జిల్లాలో ఒక్కోరోజు పర్యటించనున్న ముఖ్యమంత్రి
- డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ముఖ్యమంత్రి పర్యటన
- మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్, నర్సంపేట, దేవరకొండలలో పర్యటన



11లో

## హైటెక్ సిటీతో
# పోటీపడే విధంగా

### రైల్వే స్టేషన్ అభివృద్ధి: కిషన్ రెడ్డి



11లో

- హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్ రెడ్డి
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడి
- నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని వెల్లడి



11లో

## నేటితో మెట్రోకు
# 8 ఏళ్లు..

- 80 కోట్ల మంది ప్రయాణం
- హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా ఏడేళ్లు పూర్తి
- ప్రయాణికుల్లో 51 శాతానికి పైగా ఉద్యోగులేనని సర్వేలో వెల్లడి
- రూ.43,848 కోట్లతో రెండో దశ విస్తరణకు ప్రభుత్వ ప్రణాళికలు

## హైదరాబాద్‌లో
# మరోసారి రికార్డు ధర..


### కోకాపేటలో ఎకరం రూ.150 కోట్లు

- గండిపేట మండలం కోకాపేటలో ఎకరం భూమి రూ.151.25 కోట్లు
- నియోపొలిస్ లేఅవుట్ ప్లాట్ నెంబర్ 15, 16లో వేలం
- 9.06 ఎకరాలను వేలం వేయగా సమకూరిన రూ.1,353 కోట్ల ఆదాయం




11లో

# సర్పంచ్ ఎన్నికల్లో నోటా గుర్తు



11లో

- బ్యాలెట్ చివరి గుర్తు నోటా ఉండాలని ఈసీ ఆదేశం
- సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల గుర్తులను విడుదల చేసిన ఈసీ
- తెలంగాణలో మొదలైన పంచాయతీ ఎన్నికల ప్రక్రియ

## అమరావతి రెండో దశకు
# శ్రీకారం..

11లో

కొత్తగా 20 వేల ఎకరాల సమీకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం
- ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల సేకరణకు నిర్ణయం
- ప్రభుత్వ భూమితో కలిపి మొత్తం 20 వేల ఎకరాలు సమీకరించాలని లక్ష్యం



భారత శక్తి

# అనర్హతపై స్వతంత్ర ట్రిబ్యునల్

భారత రాజ్యాంగం శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య అధికారాలను స్పష్టంగా విభజించింది. ఒకరి పరిధిలో మరొకరు జోక్యం చేసుకోకూడదన్నది మౌలిక సూత్రం. దీనినే మనం 'లక్ష్మణ రేఖ'గా చెప్పుకుంటున్నాం. అయితే, ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్న పరిణామాలు ఈ రేఖను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో న్యాయస్థానాలు విధించే గడువులను, తమకున్న 'విచక్షణాధికారం' పేరుతో చట్టసభల అధిపతులు వ్యవహరిస్తున్న తీరు ఒక అంతులేని రాజ్యాంగ ప్రతిష్టంభనకు దారితీస్తోంది.ప్రస్తుతం ఈ ఘర్షణకు కేంద్ర బిందువు 'ఫిరాయింపుల నిరోధక చట్టం' అమలు. తెలంగాణలో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తున్నారు. స్పీకర్ తీరును ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని, నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయినా, స్పీకర్ గడువు పొడిగింపు కోరడం, పండుగలు, ఇతర కారణాలను చూపడం గమనార్హం.మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉన్నా, ఫలితం ఒక్కటే. వైసీపీ ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేసినా, శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు వాటిని ఆమోదించకుండా పెండింగ్‌లో ఉంచారు. దీనిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని డెడ్ లైన్ విధించింది.రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకునే సర్వాధికారం స్పీకర్ లేదా ఛైర్మన్‌దే. ఇక్కడే అసలు సమస్య తలెత్తుతోంది. రాజ్యాంగం స్పీకర్ నిర్ణయానికి కచ్చితమైన కాలపరిమితిని నిర్దేశించలేదు. దీన్ని ఆసరాగా చేసుకుని, ఆయా పార్టీలకు అనుకూలంగా స్పీకర్లు నిర్ణయాలను సంవత్సరాల తరబడి నాన్చుతున్నారు. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైనదే అయినా, వారు ఏదో ఒక పార్టీకి చెందినవారే. పదవిలో ఉన్నప్పుడు పార్టీకి రాజీనామా చేసే సంప్రదాయం భారత్‌లో లేదు. దీంతో సహజంగానే వారి నిర్ణయాలు అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఉంటున్నాయి.1992 నాటి 'కిహోటో హోలోహాన్' కేసులో సుప్రీంకోర్టు ఒక చారిత్రక తీర్పునిచ్చింది. స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు కోర్టులు జోక్యం చేసుకోకూడదని, నిర్ణయం వెలువడ్డాక మాత్రమే అది న్యాయ సమీక్షకు వస్తుందని చెప్పింది. ఇదే ఇప్పుడు స్పీకర్లకు కవచంగా మారింది. నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేయడం ద్వారా న్యాయస్థానాల పరిధిలోకి వెళ్లకుండా వారు తప్పించుకుంటున్నారు. కానీ, మణిపూర్ కేసులో స్పీకర్లు నిర్ణయం తీసుకోవడానికి సహేతుకమైన సమయం అంటే సాధారణంగా 3 నెలలు పాటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినా, స్పీకర్లు కోర్టు ఆదేశాలను ఖాతరు చేయడం లేదు. "స్పీకర్‌ను ఆదేశించే అధికారం కోర్టుకు లేదు" అనే వాదనతో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు.చట్టసభల ప్రొసీడింగ్స్‌లో కోర్టులు జోక్యం చేసుకోకూడదని ఆర్టికల్ 212 చెబుతోంది. కానీ, ఉద్దేశపూర్వకంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నప్పుడు కోర్టులు మౌనంగా ఉండాలా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. స్పీకర్ల జాప్యం వల్ల ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఐదేళ్ల పదవీకాలాన్ని, మంత్రి పదవులను అనుభవిస్తున్నారు. ఇది ప్రజా తీర్పును అపహాస్యం చేయడమే. ఒకవేళ కోర్టులు స్పీకర్ అధికారాల్లో అతిగా జోక్యం చేసుకుంటే, భవిష్యత్తులో పార్లమెంటరీ వ్యవస్థకు, న్యాయ వ్యవస్థకు మధ్య ఆధిపత్య పోరు తీవ్రమై వ్యవస్థలు కుప్పకూలే ప్రమాదం ఉంది.ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ పరిరక్షణ జరగాలంటే ఆ 'సన్నని గీత'ను దాటి ఆలోచించక తప్పదు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి వేదికగా సరికొత్త రాజకీయ, న్యాయ పోరాటం మొదలైంది. వైఎస్ఆర్‌సీపీ తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికై, ఆ తర్వాత పార్టీకి, పదవికి రాజీనామా చేసిన జయమంగళ వెంకటరమణ వ్యవహారం ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. రాజీనామా లేఖపై నిర్ణయం తీసుకోవడంలో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు చేస్తున్న కాలయాపనపై హైకోర్టు సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా నిర్ణయం తేల్చాలని ఆదేశించడంతో, ఈ అంశం ఇప్పుడు వ్యవస్థల మధ్య ఘర్షణకు దారితీస్తుందా అనే చర్చకు తెరలేపింది.పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జయమంగళ వెంకటరమణ గతంలో టీడీపీ నుంచి వైసీపీలో చేరారు, ఆ తర్వాత రాజకీయ సమీకరణాల రీత్యా వైసీపీకి, తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. నిబంధనల ప్రకారం ఆయన తన రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్ మోషేన్ రాజుకు అందజేశారు. అయితే, ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. రాజీనామా చేసి చాలా కాలం గడుస్తున్నా, ఛైర్మన్ దానిని ఆమోదించలేదు, అలాగని సాంకేతిక కారణాలతో తిరస్కరించనూ లేదు. ఫైలును పెండింగ్‌లో పెట్టేశారు. దీంతో వెంకటరమణ అటు మాజీ కాలేక, ఇటు పదవిలో కొనసాగలేక సతమతమవుతున్నారు. తన రాజీనామాను ఆమోదించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ ఆయన హైకోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది"స్పీకర్ లేదా ఛైర్మన్ రాజ్యాంగం కల్పించిన అధికారాలను దుర్వినియోగం చేస్తూ, నిర్ణయం తీసుకోకుండా నిరవధికంగా జాప్యం చేస్తే కోర్టులు జోక్యం చేసుకోవచ్చు" అని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అనర్హత పిటిషన్లు లేదా రాజీనామాలపై రీజనబుల్ టైమ్ (సాధారణంగా 3 నెలలు) లోపు నిర్ణయం తీసుకోవాలని గతంలో సూచించింది. ఏపీ హైకోర్టు కూడా ఇదే ప్రాతిపదికన 4 వారాల గడువు విధించినట్లు న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# సంక్రాంతి బాదుడు షురూ..



విజయవాడ, నవంబర్ 28,

సంక్రాంతి పండుగ దగ్గర పడుతుండటంతో ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు ఛార్జీలను విపరీతంగా పెంచుతున్నట్టుగా ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ నుండి విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి వంటి నగరాలకు వెళ్లే రైళ్లు, ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో టిక్కెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. దీని వలన ప్రయాణికులు ప్రైవేట్ బస్సు సర్వీసులపై ఆధారపడవలసి వస్తోంది. ఇదే ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్రావెల్స్ దండుకుంటున్నాయి.రవాణా శాఖ, రైల్వే విభాగాలు ప్రత్యేక బస్సులు, రైళ్లను ప్రకటించడంలో ఆలస్యం చేస్తున్నాయని, దీని వలన ప్రైవేట్ బస్సుల టికెట్లకు డిమాండ్ మరింత పెరుగుతుందని కొందరు ఆరోపిస్తున్నారు. జనవరి 9, 10 తేదీలు పండుగ సీజన్‌కు దగ్గరగా ఉండటంతో బుకింగ్‌లు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఛార్జీలు విపరీతంగా పెరిగాయి. ఏపీఎస్ఆర్టీసీ 50 శాతం గరిష్టంగా అదనపు పండుగ ఛార్జీలను వసూలు చేస్తుండగా, ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు రెండు నుండి మూడు రెట్లు ఎక్కువ ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఛార్జీలను పెంచడంపై పదేపదే ఫిర్యాదులు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై రవాణా శాఖ విమర్శలు ఎదుర్కొంటోంది.

హైదరాబాద్-విశాఖపట్నం మార్గంలో ఏపీఎస్ఆర్టీసీ ఛార్జీ రూ.1,889 కాగా, ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు సీటర్‌కు రూ.5,000 నుండి రూ.5,999 వరకు, స్లీపర్ బెర్త్‌కు రూ.6,999 వరకు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం మధ్య ప్రయాణానికి ఏపీఎస్ఆర్టీసీ ఛార్జీ సూపర్ లగ్జరీ సర్వీస్‌కు రూ.1,032 నుండి స్లీపర్‌కు రూ.2,338 వరకు ఉంటుంది. అయితే ప్రైవేట్ బస్సులు సీటర్ టిక్కెట్లకు రూ.2,599 నుండి రూ.4,999 వరకు, స్లీపర్‌కు దాదాపు రూ.5,999 వరకు వసూలు చేస్తున్నాయి.

అదేవిధంగా హైదరాబాద్ నుండి విజయవాడకు ప్రయాణించే ప్రయాణీకులు సాధారణంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో రూ.440 చెల్లిస్తారు. కానీ ప్రైవేట్ ఆపరేటర్లు సీటర్‌కు రూ.1,750 నుంచి రూ.1,790 మధ్య తీసుకుంటున్నారు. స్లీపర్‌లో రూ.3,500 నుంచి రూ.5,999 మధ్య ఛార్జీలను నిర్ణయించారు. హైదరాబాద్-బెంగళూరు మార్గంలో ఏపీఎస్ఆర్టీసీ స్లీపర్ టికెట్ ధర రూ.1,203, అయితే ప్రైవేట్ బస్సు ఛార్జీలు ఆపరేటర్‌ను బట్టి రూ.2,799 నుంచి రూ.6,899 మధ్య ఉంటాయి.

# ముందుకు సాగని కోటి సంతకాలు

కడప నవంబర్ 28,

రావాలి.. మళ్లీ గెలవాలి.. వచ్చేది కూడా మనమే.. ఇక దూకుడే.. ఫీల్డ్‌లోనే ఉండాలి.. గ్రౌండ్ ప్రిపేర్ చేసుకోవాలి.. లీడర్లకు వైసీపీ అధినేత జగన్ పదేపదే చేస్తున్న దిశానిర్దేశం ఇది. వచ్చే ఎన్నికల వరకు జనంలోనే ఉండి..గెలిచి తీరాలని ఆశ పడుతున్నారు. అందుకోసం గతేడాది నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు.జిల్లాల టూర్ చేపడుతారనని చెప్పి..ఇప్పటివరకు పెద్దగా యాక్టివిటీ ఏం చెప్పట్లేదు వైసీపీ అధినేత. అడపా తడపా పర్యటనలు చేస్తున్న జగన్ యాక్షన్ ప్లాన్ మార్చేస్తున్నారని అంటున్నారు. అయితే అధినేత ప్రణాళిక అమలు కాకుండా సొంత పార్టీ నేతల నుంచే బ్రేకులు పడుతున్నాయన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీని గ్రౌండ్ లెవెల్ వరకూ పటిష్ఠం చేయాలని జగన్ భావిస్తున్నారట. బూత్ స్థాయి దాకా కమిటీలు వేయాల్సిన బాధ్యత అయితే పాటీ నేతల మీదే పెట్టారు.లీడర్లు మాత్రం నియోజకవర్గాలను వదిలేసి బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లేకపోతే ఫారిన్‌కు చక్కర్లు కొడుతున్నారట. అయితే న్యూఇయర్ నుంచి గేర్ మార్చి స్పీడ్ పెంచాలని జగన్ ప్లాన్ చేస్తున్నారట. ఈ ఏడాది మధ్యలోనే జిల్లాల పర్యటన చేపడుతానంటూ ప్రకటించిన వైసీపీ అధినేత ఇప్పటివరకు జిల్లాల పర్యటనకు ప్లాన్ చేయలేదు.అయితే జనవరి తర్వాత ఆయన డిస్ట్రిక్ టూర్లకు ప్రణాళిక రచిస్తున్నట్లు చెబుతున్నారు. ఆరు నెలల పాటు జగన్ జిల్లాల టూర్ సాగుతుందని అంటున్నారు. జిల్లాల పర్యటన తర్వాత 2026 జూలై 7, 8 తేదీల్లో వైసీపీ ప్లీనరీని నిర్వహించి..2027 జనవరి నుంచి జగన్ మహా పాదయాత్రకు శ్రీకారం చుడతారు అని అంటున్నారు.ఇక స్థానిక పోరు స్టార్ట్ అయ్యే లోపే జగన్ జిల్లాల టూర్‌కు ప్లాన్ చేస్తున్నారట. ఫిబ్రవరి నుంచి జగన్ జిల్లాల పర్యటనకు షెడ్యూల్ ప్రిపేర్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై జగన్ పిలుపునిచ్చిన కోటి సంతకాల ఉద్యమం ఎంతవరకు వచ్చిందో క్లారిటీ లేదని వైసీపీ నేతలే చర్చించుకుంటున్నారు. తన హయాంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తోందన్న ఆరోపణలతో జగన్ గత నెల 9న కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రకటించారు.నర్సీపట్నం మెడికల్ కాలేజీ భవనాల పరిశీలనకు వెళ్లిన వైసీపీ అధినేత..అక్కడే కోటి సంతకాల ఉద్యమంపై ప్రకటన చేశారు. అక్టోబరు



10 నుంచి నవంబర్ 25 వరకు వివిధ దశల ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఆందోళనల్లో చివరి రోజు అయిన నవంబర్ 25 రాష్ట్ర గవర్నర్ నజీర్‌ను కలిసి ప్రజల అభ్యంతరాలను తెలియజేస్తామని ప్రకటించారు.అయితే ముందుగా చెప్పిన ప్రకారం మెడికల్ కాలేజీలపై ఆందోళనలు చేసిన వైసీసీ..ఆ తర్వాత సైలెంట్ అయిపోయినట్లు విమర్శలు ఎదుర్కొంటోంది. జగన్ పిలుపుతో నియోజకవర్గ కేంద్రాల్లో కార్యకర్తలు ఆందోళనలు చేశారు. కానీ అధినేత మాత్రం ఎక్కడా, ఎప్పుడూ ఈ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేయలేదంటున్నారు. ఇక చివరికి గవర్నర్‌కు కోటి సంతకాల పత్రాలు సమర్పించాల్సిన రోజున ఆ కార్యక్రమం జరగలేదు. కోటి సంతకాల ఉద్యమంపై వైసీపీ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ ముందుగా చెప్పిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం గవర్నర్‌ను కలుస్తారని అంతా భావించారు. జగన్ ఆ విషయం మరచిపోయారో లేక ఇంకో రోజుకు వాయిదో వేశారో కానీ, ఆయన మంగళవారం పులివెందుల పర్యటనకు వెళ్లిపోయారు. ఇదే సమయంలో వైసీపీలో ఇతర నాయకులు ఎవరూ కూడా కోటి సంతకాల ఉద్యమంపై ఎలాంటి ప్రకటన చేయలేదు.అసలు కోటి సంతకాల కార్యక్రమం ఉందా లేక మరోసారి నిర్వహిస్తారా అనేది క్లారిటీ లేదు. మెడికల్ కాలేజీలపై వైసీపీ చేపట్టిన ఉద్యమంతో కూటమి ప్రభుత్వం ఇరకాటంలో పడటం ఖాయమన్న చర్చ జరిగినా..చివరికి ఆ కార్యక్రమాన్ని వైసీపీనే చివరిదాక తీసుకెళ్లలేకపోయిందన్న టాక్ నడుస్తోంది.

# మారుతోన్న పాకిస్తాన్ వైఖరి

లాహోర్, నవంబర్ 28, (న్యూస్ పల్స్)

పాకిస్తాన్.. ఇంతకాలం ఆఫ్ఘనిస్తాన్‌పై అనుకూల వైఖరితో ఉంది. తాము చెప్పినట్లు చేస్తుందని భావించింది. కానీ, కొన్ని నెలలుగా ఆఫ్గనిస్తాన్?భారత్ సంబంధాలు మెరుగుపడుతున్నాయి. దీనిని మన దాయాది దేశం జీర్ణించుకోలేకపోతోంది. అందుకే తెహ్రీక్ ? ఎ ? తాలిబార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల సాకుతో ఆఫ్గన్‌పై దాడులు చేస్తోంది. తాజాగా మరోమారు దాడికి తెగబడింది. గతంలో ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రితో భారత్‌లో ఉండగా పాకిస్తాన్ దాడులు చేపట్టింది, తాజాగా ఆఫ్ఘన్ వాణిజ్య మంత్రి భారత్‌కు వచ్చిన సందర్భంలో చెప్పుకోదగ్గ ఈ దాడి దేశ మధ్య సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపడానికి ప్రయత్నిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.ఆఫ్గన్‌కు వైమానిక దళం లేదు. ఇదే అదునుగా గతంలో పాకిస్తాన్ వైమానిక దాడులు చేసింది. దీంతో పాకిస్తాన్ ప్రతిదాడి చేసింది. ఆఫ్ఘన్ సైన్యాలు పాకిస్తాన్ సరిహద్దులోని పాకిస్తాన్ ట్యాంకులను అపహరించింది. 90 మంది పాకిస్తాన్ సైనికులను బంధించింది. దీంతో ఖతార్, టర్కీ చొరవ తీసుకుని ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు జరిగేలా చూపాయి.ఇప్పటివరకు పాకిస్తాన్ వైమానిక దాడుల్లో 9 మంది పిల్లలు, ఒక మహిళ సహా మంది అమాయకులు మృతి చెందారు. ఈ దాడి వల్ల ఆఫ్గనిస్తాన్ తీవ్ర ఆగ్రహంతో ఎదురుదాడికి సిద్ధమవుతోంది. ఆఫ్ఘన్ సంస్కృతిలో 'బాదల్' అనే రూల్, అంటే ప్రతీకారం తప్పనిసరిగా తీర్చుకోవాల్సిన విధానమని భావిస్తారు. మరో 'నాంగ్' రూల్ లో వ్యక్తి గౌరవం పట్ల హృదయపూర్వక కట్టుబాటు ఉంటుంది. ఈ సాంప్రదాయాలు పాకిస్తాన్‌కు కఠిన గుణపాఠాలు చెప్పడానికి ఆఫ్ఘన్ సిద్ధమని స్పష్టంగా హెచ్చరించింది.ఆఫ్గనిస్తాన్ ? పాకిస్తాన్ సంక్లిష్ట సంబంధాలలో భారత్ కూడా కీలక పాత్ర పోషిస్తోంది. పాకిస్తాన్ దాడులు సాంకేతికంగా, సంప్రదాయికంగా భారత్‌తో క్షోభలు పెట్టే ఉద్దేశ్యంతో ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. భారత్‌కు సంబంధించి ఆఫ్ఘన్ బాదల్, నాంగ్ నియమానుసారం సమర్థన ఇవ్వడం ద్వారా ఈ విషయంలో సమన్వయాన్ని పెంచుకోవాలి అని సూచనలున్నాయి.

# పల్లెల్లో పండుగ 2.0

నెల్లూరు, నవంబర్ 28,

పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు

# శంషాబాద్ విమానశ్రయం మించి... బెజవాడ విమానశ్రయం



విజయవాడ, నవంబర్ 28,

విజయవాడ విమానాశ్రయంలో నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు తుదిదశకు చేరాయి. గ్లాస్, స్టీల్ స్ట్రక్చర్‌తో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం 80 శాతం పూర్తయింది, మిగిలిన 20 శాతం పనులు మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతర్గత పనులు, ముఖ్యంగా ఇంటీరియర్ పనులు, ఈ నాలుగు నెలల కాలంలో పూర్తి కావాల్సి ఉన్నాయి. టెర్మినల్ అభివృద్ధి చెందుతున్న సమయంలో, 40 కోట్లతో నిర్మించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్, ఏబీసీ కాంప్లెక్సులు అందుబాటులోకి వచ్చాయి. అలాగే, కొత్త ఆప్రాన్ పనులు కూడా పూర్తి అయ్యాయి, ఇవి భారీ విమానాలను పార్కింగ్ చేయడానికి అనుకూలంగా తయారయ్యాయి. గ్రాండ్ ఎంట్రన్స్ పనులు 95 శాతం పూర్తయ్యాయి, ఇక్కడకు చేరుకోవడానికి శంషాబాద్ తరహా మినీ ఫ్లైఓవర్ కూడా ఏర్పాటు చేయబడింది, ఇదిది కూడా దాదాపు 90 శాతం పూర్తయింది.విజయవాడ విమానాశ్రయ కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌లో దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ప్రత్యేక చాంబర్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, అధికార కార్యాలయాలు, గెస్ట్ హౌస్, అరైవల్స్, డిపార్చర్స్, కస్టమ్స్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, కమర్షియల్ బ్లాకులు వంటి అనేక సదుపాయాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా, సెంట్రలైజ్డ్ ఏసీ, పర్యావరణహిత విద్యుత్ వ్యవస్థలు, కన్వేయర్ బెల్ట్స్ వంటి ఆధునిక సదుపాయాలు టెర్మినల్‌లో ఏర్పాటు కానున్నాయి. వెయిటింగ్ ఏరియాలు, మూడు ఏరో బ్రిడ్జిల నిర్మాణం 90 శాతం పూర్తయ్యాయి, కాంక్రీట్ స్ట్రక్చర్ కూడా పూర్తి అయింది. వాటి మీదుగా ప్రయాణికులు విమానంలో నేరుగా ప్రవేశించవచ్చు.ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పనులన్ని శరవేగంగా కొనసాగుతున్నాయి, మరిన్ని డిజైన్ పనులు ఈ నెల మూడో వారంలో చేపట్టనున్నారు అధికారులు. గార్డెనింగ్, అంతర్గత రోడ్లు, కార్ పార్కింగ్ ప్రాంతం కూడా సిద్ధమయ్యాయి, వీటిని సోలార్ ఎనర్జీతో సన్నద్ధం చేసేందుకు ప్రణాళికలు రూపొందిచారు అధికారులు. ఇక మొత్తానికి ఈ నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే ఈ గన్నవరం ఎయిర్‌పోర్టు దక్షిణ భారతదేశంలో ఉన్న మరో ప్రధాన విమానాశ్రయాలో ఒకటా అవతరించనుంది

# క్లిష్టంగా మారుతున్న కృష్ణా జలాలు

కర్నూలు, నవంబర్ 28,

రెండు తెలుగు రాష్ట్రాల మధ్యనే కాదు, పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంతో కూడా కృష్ణా జలాల అంశం మరింత క్లిష్టంగా మారుతోంది. ఈ సమస్యపై ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దగా వ్యాఖ్యలు చేయకుండా నిశ్శబ్దంగా వ్యవహరించారు. అవసరమైనప్పుడు మాత్రమే స్పందిస్తూ, సముద్రంలో వృథాగా కలుస్తున్న నీటిని అన్ని రాష్ట్రాలు కలిసి ఉపయోగించుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలంగాణ , కర్ణాటక మాత్రం తమ తమ వాదనలను గట్టిగా ముందుకు పెడుతున్నాయి.ప్రస్తుతం కర్ణాటక



ప్రభుత్వం కృష్ణా నదీ జలాల కేటాయింపును తిరిగి పరిశీలించాలని కేంద్రాన్ని కోరుతోంది. మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు మాత్రమే జలాల పంపిణీ జరిగిందని, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కొత్త కేటాయింపు జరగలేదని చెబుతోంది. విభజన తర్వాత తమ సాగు భూములు పెరిగిన నేపథ్యంలో, వాటాకు సరిపోయే నీరు ఇప్పటికీ అందడం లేదని తెలంగాణ వాదిస్తోంది.ఈ వివాదం తీవ్రం అవుతున్న తరుణంలో ఏపీ ప్రభుత్వ వాదన మాత్రం పెద్దగా బయటకు రావడం లేదు. జలవనరుల శాఖ కేంద్రానికి తమ అభిప్రాయాన్ని తెలియజేశామని చెబుతోంది. ఇదిలా ఉండగా, తెలంగాణ ప్రభుత్వం ఈ మొత్తం వివాదంపై సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పరిణామాల మధ్య వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తూ, కృష్ణా జలాల పునః సమీక్ష వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.అంతలోనే ఈ వ్యవహారం త్వరలోనే సుప్రీంకోర్టు విచారణకు రానుండటంతో ఏపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు, నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కృష్ణా జలాల పునః సమీక్షకు ఏపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్రస్తుత వినియోగం జరుగుతోందని సుప్రీంకోర్టుకు స్పష్టంగా వివరించాలని సూచించారు.అలాగే, సముద్రంలో కలుస్తున్న అధిక నీటిని వృథా చేయకుండా వినియోగించుకునే అవకాశాన్ని కూడా కోర్టు ముందు బలంగా ప్రస్తావించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టి వాదనలు వినిపించే బాధ్యత జలవనరుల శాఖదేనని, ఈ విషయంలో ఎలాంటి వెనుకడుగు వేయరాదని చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తానికి, కృష్ణా జలాల వివాదం మళ్లీ ముందుకు వచ్చి రాజకీయ వేడి పెంచిన సమయంలో, ఏపీ ప్రభుత్వం కూడా కోర్టులో బలంగా నిలబడే సిద్ధతను చూపుతోంది. అయితే ఈ విషయంలో కోర్టు తీర్పు ఎలా ఉంటుంది అనే విషయంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# పవన్ కు హోమ్ శాఖ..?

విజయవాడ, నవంబర్ 28,



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా, పంచాయితీ రాజ్, అటవీ, పర్యావరణం శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఎంత బిజీ గా ఉంటున్నారో మనమంతా చూస్తూనే ఉన్నాం. రీసెంట్ గానే ఆయన 'పల్లె పండుగ 2.0' ని ప్రారంభించి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయితీల అభివృద్ధి కోసం 6500 కోట్ల రూపాయిల నిధులను మంజూరు చేసాడు. నిన్న ఆయన రాజోలు లో పర్యటించి, అక్కడ వంద కోట్ల రూపాయిల విలువ గల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాడు. జనాలను ఉద్దేశించి పవర్ ఫుల్ స్పీచ్ ఇవ్వడమే కాకుండా, ఆ ప్రాంత వాసులతో అక్కడి సమస్యల గురించి మాటామంతి కార్యక్రమం కూడా చేపట్టాడు. అయితే ఈ సభ లో పవన్ కళ్యాణ్ మాట్లాడిన కొన్ని మాటలను చూస్తుంటే, భవిష్యత్తులో ఆయన హోమ్ మినిస్టర్ పదవి చేపట్టనున్నాడా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.వైసీపీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ 'అధికారం పోయినప్పటికీ కూడా ఇప్పటికీ వైసీపీ నాయకులూ బూతులు ఆపడం లేదు. ప్రతీ ఒక్కరిని గమనిస్తూనే ఉన్నాను, నా దగ్గర క్షమా ఉండదు, పిఠాపురం లో ఇప్పటికే మీకు ఒకసారి చెప్పాను, త్వరలోనే మీ అంతు తెలుస్తాను, 2029 లో మేము మళ్లీ అధికారం లోకి వచేస్తాము, మిమ్మల్ని నడిరోడ్డు మీద నరుకుతాము అంటూ పెద్ద పెద్ద వార్నింగ్స్ ఇస్తున్నారు. మీరు మళ్లీ అధికారం లోకి రావాలని అనేది మీ అత్యాశ, పగటి కలలు కనకండి, నేను మిమ్మల్ని రానిచ్చే సమస్యే లేదు' అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చాడు. ఈ వార్నింగ్ వెనుక చాలా అర్థాలు దాగి ఉన్నాయి అనేది గమనిస్తే అర్థం అవుతుంది. పిఠాపురం లో ఇప్పటికే ఒకసారి చెప్పాను అంటే దాని అర్థం ఏంటి?, గతం లో పిఠాపురం లో ఆయన నేను కనుక హోమ్ శాఖ తీసుకుంటే మీకు మాములుగా ఉండదు, వేరేలా ఉంటుంది అని అంటాడు.అప్పట్లో ఈ వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి, ఇక నిన్న రాజోలు లో పవన్ కళ్యాణ్ ఇచ్చిన డైరెక్ట్ వార్నింగ్ చూస్తుంటే రాబోయే రోజుల్లో ఆయన హోమ్ శాఖ ని తీసుకోబోతున్నట్టు సంకేతాలు పరోక్షంగా ఇస్తున్నాడని సోషల్ మీడియా లో విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై టీవీ న్యూస్ చానెల్స్ లో నిన్న డిబేట్స్ కూడా జరిగాయి. ఇది ఎంత వరకు నిజం అవుతుందో తెలియదు కానీ, ఒకవేళ నిజం అయితే మాత్రం రాష్ట్రంలో పెను మార్పులు చూడొచ్చని అంటున్నారు విశ్లేషకులు. ప్రస్తుతం హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత వ్యవహరిస్తోంది. మొదట్లో ఈమె కాస్త విమర్శలు ఎదురుకున్నప్పటికీ, ఈమధ్య కాలం లో తన పనితీరుని బాగా మెరుగుపరుచుకుంది.

# లోకల్ బాడీ పోల్స్ రెడీ అవుతున్న పార్టీలు

విశాఖపట్టణం, నవంబర్ 28,

ఈ గట్టున లోకల్ ఫైట్ పొలిటికల్ హీట్‌ను పెంచుతోంది. ఆ గట్టున స్థానిక సమరం ఊరిస్తోంది. తెలంగాణలో ఇప్పటికే వాయిదాల మీద వాయిదాలు పడ్డ లోకల్ బాడీ ఎన్నికలు..రెడీ టు ఫైట్‌గా మారాయి. ఇక ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అవుతోంది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చేస్తున్నాయ్. బిగ్ ఫైట్ అయిపోయి అప్పుడే 18 నెలలు అవుతోంది. నెక్ట్స్ జరగబోయే ఎన్నికలకు ఇప్పుడొచ్చే లోకల్ బాడీ పోల్సే కీలకం. అందుకే స్థానిక పోరుపై ఇప్పటి నుంచే ఏపీలో రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక ఎన్నికలు పెట్టేందుకు సర్కార్ సిద్ధమవుతోందట. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు సన్నాహాలు స్టార్ట్ అయ్యాయి. పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను రెడీ చేసుకుంటుంది రాష్ట్ర ఎన్నికల సంఘం.ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగుస్తుంది. 2026 మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం చట్టంలో ఉంది. దాంతో జనవరిలోనే ఎన్నికలకు వెళ్లే ఎలా బాగుంటుందని భావిస్తోందట కూటమి సర్కార్.అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. ఒకవేళ అప్పటిలోగా కులగణన పూర్తి కాకపోతే మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట పంచాయతీలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని మున్సిపాలిటీలు, ఆ వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజుకుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది.అధికార ధీమాతో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు లోకల్ ఫైట్‌కు సై అంటున్నారు. విపక్ష వైసీపీలో మాత్రం డైలమాలో కనిపిస్తోంది. ఫ్యాన్ పార్టీ లీడర్లు ఎవరూ స్థానిక ఎన్నికలపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. అధికారంలో ఉన్నప్పుడు లోకల్ బాడీస్‌లో 99 శాతం స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. అప్పట్లో అధికారం అండతో మెజార్టీ స్థానాల్లో ఏకగ్రీవం అయ్యేలా ఆ పార్టీ నేతలు చక్రం తిప్పారన్న చర్చ ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో లీడర్లు, కార్యకర్తలు నిరాశలో ఉన్నారు. గతంలో ఉన్నంత యాక్టీవ్‌గా కనిపించడం లేదు.గతంలో ఏకపక్ష విజయాలను సాధించిన వైసీపీ..ఇప్పుడు కనీసం పోటీ ఇచ్చే పరిస్థితి ఉందా? అన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికీ ఆ పార్టీకి చాలా నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లు లేరు. ఒకవేళ నియోజకవర్గ సమన్వయకర్తలు ఉన్నా..పెద్దగా యాక్టీవ్‌గా పనిచేయడం లేదు. పైగా రాష్ట్రస్థాయిలో కూడా వైసీపీ స్థానిక ఎన్నికలపై ఎలాంటి ముందస్తు సన్నాహాలు మొదలుపెట్టినట్లు కనిపించడం లేదు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమికి..పవర్ కోల్పోయి విపక్షంలో ఉన్న వైసీపీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద పరీక్షగా మారబోతున్నాయి.అయితే జనరల్ ఎలక్షన్స్‌లో ఓడి..జగన్ సొంత ఇలాకాలో రెండు జడ్పీటీసీ సీట్లను కోల్పోయిన వైసీపీ..లోకల్ పోరుపై ఎటూ తేల్చుకోలేకపోతోందన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ పోటీ చేస్తే మాత్రం కూటమి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకత కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటోందట ఫ్యాన్ పార్టీ. లోకల్ లీడర్లు మాత్రం పార్టీ అండగా ఉంటేనే తాము ఎన్నికల బరిలోకి దిగుతామని అంటున్నారట. పార్టీ భరోసా ఇవ్వాలంటే నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు యాక్టీవ్‌గా పనిచేస్తే స్థానిక నేతలకు ధైర్యం ఉంటుంది. కానీ వైసీపీలో చాలా చోట్ల ఇంచార్జ్‌లు, లీడర్లు చురుకుగా పనిచేయడం లేదు.లోకల్ బాడీ ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే నియోజకవర్గ ఇంచార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తున్నారట జగన్. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలను పిలిచి క్లాస్ తీసుకున్న జగన్..యాక్టీవ్‌గా పని చేయకుంటే ఆల్టర్నేట్ చేసుకుంటానని తేల్చి చెప్పారు. స్థానిక ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే వైసీపీ అధినేత లీడర్లకు దిశానిర్దేశం చేసినట్లు టాక్ నడుస్తోంది.అధికారంలో ఉన్న కూటమి మాత్రం లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లేందుకు ఇదే సరైన టైమ్ అని లెక్కలు వేసుకుంటోందట. ప్రభుత్వంపై ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్ ఉంది. ఇంకా మూడేళ్లు ప్రభుత్వం ఉంటుంది. అధికారం కలిసి వస్తుందని..మెజార్టీ స్థానాలు గెలుచుకోవచ్చని స్కెచ్ వేస్తోందట. కూటమి పార్టీలు కూడా ఎవరికి వారుగా తమ బలం పెంచుకునేందుకు స్థానిక ఎన్నికలే సరైన ఫ్లాట్‌ఫామ్‌గా భావిస్తున్నాయట. వచ్చే ఎన్నికల నాటికి ఇంకా బలపడాలనుకుంటున్న బీజేపీ..జిల్లా కమిటీలను యాక్టీవ్ చేసి..తమకు క్యాడర్, లీడర్లు ఉన్న చోట్ల..టికెట్లు తీసుకొని గెలిచి తీరాలని ప్లాన్ చేస్తోందట.అటు జనసేన కూడా గోదావరి జిల్లాలతో పాటు..రాయలసీమ జిల్లాల్లో సీరియస్ కాన్సన్‌ట్రేషన్ చేస్తోందట. టీడీపీ ఓవరాల్‌గా రాష్ట్రంలో అన్ని జడ్పీ ఛైర్మన్ స్థానాలు, మున్సిపల్ పీఠాలు, మేయర్ పదవులు స్వాధీనం చేసుకునేందుకు పావులు కదుపుతోందట. ఏపీ స్థానిక సమరం షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందా? ఒకవేళ లోకల్ బాడీ పోల్స్ వస్తే పార్టీల స్ట్రాటజీస్ ఎలా ఉండబోతున్నాయనేది చూడాలి.

# నల్లారి జాడ ఎక్కడ...

తిరుపతి, నవంబర్ 28



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చివరి ముఖ్యమంత్రిగా వ్యవహరించారు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. ప్రస్తుతం బిజెపిలో ఉన్న ఆయన జాడలేదు. బిజెపి కార్యక్రమాలకు సైతం ఆయన హాజరు కావడం లేదు. అసలు రాజకీయాల్లో ఉన్నారా? లేరా? అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. ఆయన సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డి మాత్రం టిడిపి పీలేరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు కిరణ్ కుమార్ రెడ్డి. ఆయనకు రాష్ట్ర పగ్గాలు అందించడంతోపాటు రాజ్యసభ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. అటువంటిదేమీ జరగకపోగా కిరణ్ కుమార్ రెడ్డి ఫుల్ సైలెన్స్ కావడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన రాజకీయాల నుంచి తప్పుకున్నట్లేనా అని చర్చ నడుస్తోంది.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పేరు మోసిన రాజకీయ కుటుంబాల్లో నల్లారి ఒకటి. కిరణ్ కుమార్ తండ్రి అమర్నాథ్ రెడ్డి సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ మంచి నేతగా ఎదిగారు. 1988లో ఆయన అకాల మరణం చెందారు. ఆ సమయంలో కిరణ్ కుమార్ రెడ్డి తన తల్లిని ఉప ఎన్నికల్లో నిలబెట్టారు. ఆ ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. అక్కడికి ఏడాదికి వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో అంటే 1989లో నేరుగా రంగంలోకి దిగారు కిరణ్ కుమార్ రెడ్డి. తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు. 1994లో రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. 1999, 2004, 2009లో హ్యాట్రిక్ విజయం సాధించి మంచి గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు.2004లో గెలిచిన కిరణ్ కుమార్ రెడ్డికి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతగానో ప్రోత్సాహం అందించారు. వివిధ సమీకరణలో భాగంగా కిరణ్ కుమార్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. చీఫ్ విప్ పదవి ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పించారు. 2009లో కిరణ్ గెలిచేసరికి శాసనసభ స్పీకర్ ఇచ్చి గౌరవించారు. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో రోశయ్య ముఖ్యమంత్రి కావడం.. ఆయన దిగిపోయిన తర్వాత చాలామంది పేర్లు వినిపించాయి. కానీ అనూహ్యంగా స్పీకర్ గా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది కాంగ్రెస్ హై కమాండ్. అయితే నాలుగుగేళ్లపాటు మంచి పాలన అందించగలిగారు కిరణ్. కానీ రాష్ట్ర విభజన పుణ్యమా అని కిరణ్ నాయకత్వం ప్రమాదంలో పడింది.రాష్ట్ర విభజన ఒకవైపు.. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంకోవైపు కాంగ్రెస్ పార్టీని దారుణంగా దెబ్బతీశాయి. తనను సంప్రదించకుండా రాష్ట్ర విభజన జరిగిన తీరును సీఎం కిరణ్ కుమార్ రెడ్డి మనస్థాపానికి గురయ్యారు. సమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటు చేసి బరిలో దిగారు. అటు తరువాత పార్టీ ఘోర పరాజయంతో పూర్తి రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. 2019 ఎన్నికల తరువాత మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపు వచ్చారు. కానీ ఎన్ని రోజులు కూడా అక్కడ ఉండలేకపోయారు. వెంటనే బిజెపిలో చేరారు. గడిచిన ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అటు తరువాత బిజెపి కార్యకలాపాల్లో ఎక్కడ కనిపించడం లేదు. కూటమి సమన్వయంలో కూడా ఆయన పాత్ర లేదు. దీంతో ఆయన క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్పారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

# కనకమహాలక్ష్మి ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాఖపట్నం నవంబర్ 28


ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, విశాఖపట్నం పాతనగరం బురుజు పేటలోని శ్రీ కనక మహా లక్ష్మి అమ్మ వారి మార్గశిర మాసం ఉ




త్సవాలకు భక్తులు పోటెత్తారు. భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు.శాస్త్రోక్తంగా అమ్మ వారికి అభిషేకం, అలంకరణ చేశారు. అమ్మవారి దర్శనం కోసం చలిని సైతం లెక్క చేయకుండా భక్తులు భారీగా తరలి వచ్చారు. తమ మొక్కులను చెల్లించుకు న్నారు. పసుపు నీళ్ల కలశాలు, జ్యోతులతో ఊరేగింపు నిర్వహిం చారు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్త కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో శోభారాణి వివరిం చారు.ఈసారి భక్తుల తాకిడి ఎక్కు వగా ఉంటుందని భావిస్తున్న అధికారులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశారు.ఆమేరకు ప్రసాదం పంపిణీ, క్యూలైన్ నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపట్టారు.నవం బర్ 21 నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు మార్గశిర మాసోత్సవాలు కొనసాగనున్నాయి.

# హనీ ట్రాప్ లో ఎన్ ఆర్ ఐలు..

న్యూయార్క్, నవంబర్ 28,



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్కడ భారతీయులకు రక్షణ కరువవుతోంది. ఇప్పటికే అక్రమ వలసల పేరుతో వేల మందిని ఇంటికి పంపించారు. గ్రీన్‌కార్డులు నిలిపివేశారు. ఉద్యోగ నియామకాల్లో భారతీయులకు ప్రాధాన్యం ఇవ్వొద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. ఇక అమెరికన్లు భారత షాపులపై దాడులు చేస్తున్నారు. ఈ క్రమంలో మరో కొత్తరకం మోసం వెలుగు చూసింది. భారతీయ విద్యార్థులే లక్ష్యంగా హనీట్రాప్‌కు పాల్పడుతూ.. దోపిడీ చేస్తున్నారు. మాస్టర్స్ చదువుతున్న విదేశీ కొందరు విద్యార్థులు సంపన్నులైన ఎన్నారైలను ప్రేమ, రిలేషన్‌షిప్ పేరుతో మోసం చేస్తున్నారు. తర్వాత వ్యక్తిగత సందేశాల ద్వారా ఒత్తిడి పెడుతూ విలువైన వస్తువులు, డేటా, బ్లాక్‌మేల్ చేస్తున్నారు.వివిధ దేశాల నుంచి అమెరికాకు వెళ్లి మాస్టర్స్ చేస్తున్న అమ్మాయిలు.. భారతీయ సంపన్నులన్ధ లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఎన్నారైలను నమ్మించి హెల్పర్లుగా ఇళ్లలో చేరుతున్నారు. తర్వాత నమ్మకంగా ఉంటూ ఇళ్లలోని డబ్బులు, జ్యువెల్లరీ, పర్సనల్ ఇన్‌ఫర్మేషన్, విలువైన వస్తువులు దొంగతనం చేస్తున్నారు. ఎన్నారైలు ఎక్కువగా ఒంటరిగా ఉండడంతో చాలా మంది సహాయకుల కోసం చూస్తుంటారు. దీంతో అమ్మాయిలు ఈ ఎన్నారైలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. తర్వాత దొంగతనం చేసిన డేటా ఆధారంగా ఎన్నారైలను బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు లాక్కుంటున్నారు.ఈ తరహా ట్రాప్ ఎక్కువగా డల్లాస్, ఓహియోలో ఎక్కువగా జరుగుతుందని ఓ యువతి ఎక్స్‌లో ఓ వీడియో పోస్టు చేసింది. కొందరు అయితే హనీట్రాప్‌తోపాటు పర్సనల వీడియోలో, మెస్సేజ్‌లను కూడా మిస్‌యూజ్ చేస్తున్నట్లు సదరు మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కొందరు డబ్బులు డిమాండ్ చేసి ఇలా వచ్చిన డబ్బులతో ఇళ్లు కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇక డల్లాస్, ఓహియో ప్రాంతాల్లో ఇలాంటి చీటింగ్‌లకు అరెస్టులు ఉండవు. ఈ నేపథ్యంలో ఎన్నారైలే జాగ్రత్తగా ఉండాలని సూచించింది.అలాగే కొందరు స్టూడెంట్స్ ఆన్‌లైన్ మోసాలు, సైబర్ మోసాలకు కూడా పాల్పడుతున్నారని తెలిసింది. ప్రేమ, అబ్యూస్, హనీట్రాప్ పేరుతో చీటింగ్ చేస్తున్నారు. వీరి లక్ష్యం ఆర్థికంగా ప్రయోజనం పొందడమే. సాధారణంగా హనీట్రాప్.. దేశాల రహస్యాలు తెలుసుకోవడానికి వాడుతుంటారు. కానీ సంపన్న దేశంలో యువతులు.. ఇలా ఒళ్లు అమ్ముకోవడం, ప్రేమ, అబ్యూస్ పేరుతో డబ్బులు సంపాదిస్తున్నారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై నెటిజన్లు స్పందిస్తున్నారు. ఇలాంటివి చికాగో, సెయింట్ లూసియాలో కూడా జరుగుతున్నాయని ఓ ఎన్నారై పోస్టు పెట్టాడు. వీటిపై అమెరికా ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలని కొందరు కామెంట్ చేశారు. కొందరు బీకేర్‌ఫుల్ అని సూచిస్తున్నారు. ఒక స్టూడెంట్ రెండేళ్లలో 8 కోట్లు సంపాదించిందని ఓ బాధితుడు తెలిపాడు. కొందరు ఇలాంటివి ప్రపంచమంతా ఉన్నాయని పేర్కొంటున్నారు.

# రామగిరి డిటి భార్య, కుమారుడు మృతి

అనంతపురం నవంబర్ 28

రామగిరి డిప్యూటీ తహసీల్దార్ రవి భార్య, కుమారుడు మృతి చెందారు. మూడేళ్ల కుమారుడు సహస్ర గొంతుకోసి తల్లి అమూల్య చంపింది. కుమారుడిని హత్య చేశాక అనుమానాస్పదస్థితిలో తల్లి అమూల్య మృతి చెందింది. కుటుంబకలహాలతో కుమారుడిని చంపి తల్లి మరణించిందని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండ్రోజుల క్రితం అమూల్య దంపతులు గొడవపడినట్లు స్థానికులు తెలిపారు. అమూల్య భర్త రవిని విచారిస్తున్నారు.

# దేవరాపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

అనకాపల్లి నవంబర్ 28

మాడుగుల ఎమ్మె ల్యే బండారు సత్యనారాయణ మూర్తి దేవరాపల్లి మండలం కొత్త పెంట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులం దరూ ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ పి వి జి కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఆర్డీవో, ఎండిఓ, తహసిల్దార్, ప్రాజెక్ట్ చైర్మన్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాదీ రుచులకు గ్లోబల్ గుర్తింపు..

హైదరాబాద్, నవంబర్ 28,

ప్రపంచంలోని ఉత్తమ 100 నగరాల జాబితాలో భారత్‌కు చెందిన నాలుగు ప్రధాన నగరాలు స్థానం దక్కించుకున్నాయి. వాటిలో బెంగళూరు, ముంబై, ఢిల్లీతో పాటు హైదరాబాద్ కూడా గ్లోబల్ టాప్-100లో నిలిచింది. సాంకేతిక విస్తరణ, ఆధునిక మౌలిక సదుపాయాలు, కార్పొరేట్ అవకాశాలు, నగర జీవనశైలిలో వేగవంతమైన మార్పులు.. ఇవి హైదరాబాద్‌కు ఈసారి కీలకమైన ప్లస్ పాయింట్లుగా మారాయి. ప్రపంచ వ్యాప్తంగా బెస్ట్ నగరాల జాబితో బెంగళూరు 29వ స్థానం, ముంబై 40వ స్థానం, ఢిల్లీ 54వ స్థానం సాధించగా.. హైదరాబాద్ 82వ స్థానంలో నిలవగా.. దేశవ్యాప్తంగా నాల్గవ బెస్ట్ సిటీగా నిలిచింది. చెన్నై, కోల్‌కతా వంటి పాత మెట్రో నగరాలను వెనక్కు నెట్టి ఈ స్థానం పొందడం ప్రత్యేకంగా మారింది.హైదరాబాద్ కేవలం ఐటీ, బిజినెస్ హబ్ మాత్రమే కాదు.. ప్రపంచ ఫుడ్ మ్యాప్‌లో కూడా తనదైన స్థానం సంపాదిస్తోంది. 'టేస్టీ అట్లాస్' విడుదల చేసిన టాప్ 100 టేస్టీ సిటీల జాబితాలో హైదరాబాద్ 50వ స్థానంలో నిలిచింది. బిర్యానీ, ఇరానీ టీ, హలీమ్, ఉస్మానియా బిస్కెట్ ఇలాంటి వంటకాల ప్రత్యేక రుచులు ప్రపంచవ్యాప్తంగా ఫుడ్ లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. మొఘలాయి, అరబిక్, పర్షియన్, టర్కిష్ వంటకాల ప్రభావంతో హైదరాబాదీ ఫుడ్ కల్చర్‌కు ఈ గుర్తింపు మరింత బలం చేకూర్చిందిఇక ప్రపంచంలో



టాప్-10 బెస్ట్ సిటీస్ సిటీస్ జాబితాకు వస్తే క్యాపిటల్ ఆఫ్ క్యాపిటల్స్'గా పేరున్న లండన్ మళ్లీ మొదటి స్థానాన్ని దక్కించుకోగా.. తర్వాతి స్థానాల్లో న్యూయార్క్, ప్యారిస్, టోక్యో, మాడ్రిడ్, సింగపూర్, రోమ్, బెర్లిన్ ఉన్నారు. అభివృద్ధి, వినోదం, పర్యాటకం, జీవనశైలి అన్ని విభాగాల్లో ఈ నగరాలు ప్రపంచంలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి.భారతదేశంలో బెంగళూరు టాప్ లో నిలిచింది. టెక్ ఎకోసిస్టం, విస్తరించిన కార్పొరేట్ బేస్ వల్ల బెంగళూరు 29వ స్థానాన్ని సాధించింది. ఉద్యోగాలు, సాంస్కృతిక కార్యకలాపాలు, ఇన్నొవేషన్ కేంద్రంగా దేశ ఆర్థిక రాజధాని ముంబై 40వ స్థానంలో నిలిచింది. రాజకీయ ప్రభావం, రవాణా కనెక్టివిటీ, అభివృద్ధి చెందుతున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా ఢిల్లీ 54వ స్థానంలో నిలిచింది. ఇక టెక్నాలజీ విస్తరణ, ఐటీ సేవల కేంద్రంగా ఎదుగుతున్న హైదరాబాద్ 82వ స్థానంలో సాధించింది. మరోవైపు.. దేశంలోనే పెద్ద సిటీగా హైదరాబాద్ నిలిచింది. మరోవైపు.. చెన్నై, కోల్‌కతా వంటి నగరాలనుసైతం పక్కన పెట్టి హైదరాబాద్ ముందంజలో నిలిచింది.రోజురోజుకూ హైదరాబాద్ గ్లోబల్ ఇమేజ్ మరింత బలపడుతోంది ప్రపంచ ర్యాంకింగ్స్‌లో వరుసగా మెరుగైన స్థానాలు సాధించడం హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిని మరో మెట్టుపైకి తీసుకెళ్తోంది. టెక్ సిటీగా గుర్తింపు, సురక్షిత నగరంగా పేరుగాంచడం, ఫుడ్ డెస్టినేషన్‌గా ఎదగడం హైదరాబాద్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. రాబోయే సంవత్సరాల్లో మరింత ఉన్నత స్థానాలను అందుకునే సామర్థ్యం నగరానికి ఉందని నిపుణులు భావిస్తున్నారు.

# 9 వేల ఎకరాలకు మల్టీ-యూజ్ జోన్లు

హైదరాబాద్, నవంబర్ 28,

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ రాజకీయగా కలకలం రేపుతోంది. బీఆర్ఎస్, బీజేపీ నేతలు దీన్ని 5 లక్షల కోట్ల స్కాంగా ఆరోపిస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల 9,292 ఎకరాల ఇండస్ట్రియల్ భూములను మల్టీ-యూజ్ జోన్లుగా మార్చడం, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ రేట్లలో కేవలం 30 నుంచి 0 శాతం చెల్లింపుతో రెగ్యులరైజేషన్ అనుమతించడం ఈ పాలసీలో కీలకం. ఊఎబుఖ అంటే హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ాఖీఖీ లోపల బాలనగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఆజామాబాద్ వంటి ప్రాంతాల్లో 22 ఇండస్ట్రియల్ ఎస్టేట్లు, పార్కుల్లో 9,292 ఎకరాల భూములను మల్టీ-యూజ్ జోన్లుగా అంటే రెసిడెన్షియల్, కమర్షియల్, మిక్స్‌-యూజ్ మార్చడానికి అనుమతించే పాలసీ. పాత ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఆధునికీకరించి, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి అనుకూలంగా మారుస్తమమని ప్రభుత్వం చెబుతోంది. భూమి యజమానులకు ఫ్రీ హోల్డ్ హక్కులు, మల్టీ-యూజ్ అనుమతులు ఇస్తారు. అప్లికేషన్లు 7 రోజుల్లో ప్రాసెస్, 7 రోజుల్లో అప్రూవల్, 45 రోజుల్లో పూర్తి రెగ్యులరైజేషన్ చేస్తారు. తెలంగాణలో పారిశ్రామిక సంస్థలకు ప్రభుత్వం భూములు 1960ల నుంచి ఇస్తున్నారు. హైదరాబాద్ స్టేట్ సమయంలో పారిశ్రామిక అభివృద్ధికి భూములు సబ్సిడీ రేట్లకు కేటాయించారు. అప్పట్లో పెట్టిన షరతు ప్రకారం వాటిని పారిశ్రామిక వినియోగానికి మాత్రమే ఉపయోగించాలి. 2 బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి భూములు 'ఫ్రీహోల్డ్' హక్కులతో మార్చారు. కానీ మల్టీ-యూజ్ కన్వర్షన్‌లకు కఠిన నిబంధనలు విధించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ ధరకు.. మల్టీ యూజ్ కు అనుమతులు ఇవ్వాలని నిర్ణియంచారు. ఇండస్ట్రియల్ భూముల్లో టాక్సిక్ పొల్యూషన్ ఉందని అందుకే మా పాలసీలో ఇన్‌ఫ్రా, గ్రీన్ స్పేస్‌లు బిల్డ్ చేస్తాం అని ప్రభుత్వం చెబుతోంది. ఊఎబుఖ అమలు అయితే, రాష్ట్రానికి పన్నెండు వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ భూములను మార్కెట్ రేటులో ముప్ఫై శాతం మొత్తానికే ఇవ్వడం స్కాం అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇలా తక్కువ ధరకే రిజిస్ట్రేషన్ చేయడం వల్ల 5 నుంచి 6 లక్షల కోట్ల నష్టం స్తుందని చెబుతున్నారు. రాజకీయంగా కాంగ్రెస్‌కు సవాలుగా మారింది. పంచాయతీ ఎన్నికల ముందు వివాదం తీవ్రమవుతోంది. ఫ్రీ హోల్డ్ పేరుతో బీఆర్ఎస్ జీవోలుఇచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు వాటిని బయట పెట్టారు. ప్రభుత్వాలు నిజంగా కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు వాటి గురించి ప్రజలేమనుకుంటున్నారన్నదానిపై చర్చ పెడతారు. ప్రజల మద్దతు లభిస్తుందనుకుంటే ధైర్యంగా ముందడుగు వేస్తారు. కానీ ప్రభుత్వం వివాదాస్పదం అవుతుందని తెలిసి కూడా..విపక్ష పార్టీలు బయట పెట్టే వరకూ ప్రజలకు తెలియకుండా సీక్రెసీ మెయిన్ టెయిన్ చేస్తోంది. ఫలితంగానే ప్రభుత్వానికి చిక్కులు వస్తున్నాయి. ఫలితంగా సమర్థించుకోలేకపోతోంది. స్కాం జరుగుతుందేమో అని సామాన్య ప్రజలు భావించేలా చేస్తోంది.

# ట్రెండింగ్ లో కవిత..
# కాంగ్రెస్ రంగుల చీరతో ప్రత్యక్షం

హైదరాబాద్, నవంబర్ 28,

బీఆర్ఎస్ నేతలు కవిత అటెన్షన్ కోసం తమపై ఆరోపణల చేస్తూ ఉంటారని అంటూ ఉంటారు . కానీ రాజకీయాల్లో ఎప్పుడూ ఎలా చర్చనీయాంశమయ్యాలో మాట్లాడకుండానే తన వ్యూహం అమలు చేయగల తెలివైననేత. ఇప్పుడు అంతా ఆమె గురించే చర్చజరుగుతోంది. తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత ధరించిన తెలుపు చీరపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. ఎరుపు-ఆకుపచ్చ రంగుల డిజైన్ బోర్డర్‌తో అలంకరించిన ఈ చీర, కాంగ్రెస్ పార్టీ కండువా తెలుపు, ఎరుపు, ఆకుపచ్చ ను గుర్తుచేస్తూ ఉండటంతో అందరూ ఈ అంశంపై చర్చించడం ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరైన కవిత చీర ఎంపికే రాజకీయ సంకేతమా అని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఃఖీూ అభిమానులు 'కాంగ్రెస్‌కు మద్దతు' అంటూ విమర్శలు గుప్పిస్తుంటే, కొందరు ఇది సాధారణ జాతీయ రంగుల చీర మాత్రమే అని కౌంటర్ ఇస్తున్నారుతెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య-సాక్షి దంపతుల నిశ్చితార్థ వేడుక మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఘనంగా జరిగింది. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, మెగాస్టార్ చిరంజీవి వంటి సెలబ్రిటీలు సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. భర్తతో కలిసి కవిత వేడుకు వచ్చారు. కాబోయే దంపతులను ఆశీర్వదించారు. కవిత పూర్తిగా ఆఫ్-వైట్ చీరతో బోర్డర్‌లో ఎరుపు-ఆకుపచ్చ డిజైన్‌లు కనిపించాయి. సాధారణంగా పబ్లిక్ ఈవెంట్‌లలో సింపుల్, కలర్‌ఫుల్ చీరలు ధరించే కవిత ఈసారి ఈ డిజైన్ సెలక్ట్ చేసుకోవడంతో అందరి దృష్టి ఆకర్షించింది. ఈ చీర కాంగ్రెస్ పార్టీ జెండా రంగులు తో సమానంగా ఉండటంపై 'హింట్' అని అంటూ స్పెక్యులేషన్స్ మొదలయ్యాయి. ఆమె కాంగ్రెస్‌కు దగ్గరవుతున్నారని అంటున్నారు. కానీ అంతకు ముందు అదే చీరతో ప్రెస్ మీట్ పెట్టి.. బీసీ రిజర్వేషన్ల విషయంలో తీవ్ర విమర్శలు చేశారు. కవిత ఇటీవల ఃఖీూ పార్టీ నుంచి దూరమయ్యారు. హరీశ్ రావు, సంతోష్ కుమార్ వంటి నేతలపై పబ్లిక్‌గా విమర్శలు గుప్పించారు. తన సొంత పార్టీని ప్రారంభించాలని ఆలోచిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారం జరిగింది కానీ కాంగ్రెస్‌లో చేరను అని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేసి ఆ తర్వాత ఇలాంటి చీరలో కాంగ్రెస్ నేత ఇంటి ఫంక్షన్ కు వెళ్లడం .. ఆమెకు మాత్రమే సాధ్యం. కవిత కాంగ్రెస్ లో చేరుతారో లేదో కానీ రాజకీయపరంగా ఎలా హాట్ టాపిక్ గా ఉండాలో ఆమెకు తెలిసినంతగా ఎవరికీ తెలియదని అంటున్నారు.

# 305 పరిశ్రమల మూసివేతలకు నోటీసులు

హైదరాబాద్, నవంబర్ 28

కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు 305 పరిశ్రమలను మూసివేయాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు ఆదేశించింది. పర్యావరణ చట్టాల అమలును బలోపేతం చేయడం, రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతమైన కాలుష్య నియంత్రణను నిర్ధారించడం ఈ చర్య లక్ష్యంగా తెలుస్తోందికాలుష్య తీవ్రత ఆధారంగా కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు పరిశ్రమలను రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్‌గా వర్గీకరిస్తుందని ుఉఖఅః అధికారులు తెలిపారు. ఈ కేటగిరీల కింద తెలంగాణలో మొత్తం 12,264 పరిశ్రమలు ఉన్నాయి. ఈ వర్గీకరణకు అనుగుణంగా ుఉఖఅః కొత్త, ఇప్పటికే ఉన్న పారిశ్రామిక యూనిట్లను నిశితంగా పర్యవేక్షిస్తోందని అధికారులు తెలిపారు.జనవరి 2024 నుంచి అక్టోబర్ 2025 మధ్య బోర్డు 2,620 కొత్త కంపెనీల స్థాపనకు అనుమతులు మంజూరు చేసింది. వాయు, నీటి కాలుష్య నియంత్రణ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని ధృవీకరించిన తర్వాత 3,521 యూనిట్లకు ఆపరేషన్ కోసం సమ్మతి (అఈూ) జారీ చేసిందిఇదే కాలంలో అధికారులు 2,069 పరిశ్రమలను తనిఖీ చేసి, కఠినమైన కాలుష్య నిర్వహణను నిర్ధారించడానికి ఉల్లంఘనలకు 1,234 యూనిట్లకు నోటీసులు జారీ చేశారు. నిబంధనలను పాటించలేదని నిర్ధారించిన తర్వాత ఔషధ యూనిట్లు, ప్లాస్టిక్ పరిశ్రమలు, రసాయన కర్మాగారాలు సహా 305 పరిశ్రమలకు మూసివేత ఉత్తర్వులు జారీ అయ్యాయిఫిర్యాదుల సత్వర పరిష్కారం కోసం ుఉఖఅః టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 10741, 'జనవాణి - కాలుష్య నివారిణి' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. పారిశ్రామిక జోన్‌లలో రాత్రి పెట్రోలింగ్ కూడా చేస్తారు. బల్క్ డ్రగ్, రసాయన పరిశ్రమలలో జీరో లిక్విడ్ డిశ్చార్జ్(జిఒఆ) వ్యవస్థలను కఠినంగా అమలు చేయడం, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం వంటి ప్రభావవంతమైన చర్యలు కాలుష్య తగ్గింపుకు దోహదం చేస్తున్నాయి501 అధిక కాలుష్య కారక పరిశ్రమల నుండి ఉద్గారాలను, కాలుష్య కారకాలను నిరంతరం ట్రాక్ చేయడానికి 24/7 ఆన్‌లైన్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్టుగా ఓ అధికారి తెలిపారు. కాలుష్య నిబంధనలను అధిగమించినందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ 108 పరిశ్రమలను సమీక్షించింది. తక్షణ దిద్దుబాటు చర్యలను ఆదేశించింది. నిరంతరం పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.అయితే ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మేషన్(హిల్ట్) పాలసీని ఆమోదిస్తూ అధికారిక ఉత్తర్వు జారీ చేసింది. దీని ద్వారా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపల, చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక భూములను బహుళ వినియోగ జోన్లుగా అధికారికంగా మార్చడానికి వీలు కల్పిస్తుంది. హైదరాబాద్ సిటీ లోపల ఉన్న కాలుష్యకారక, ఔట్‌డేటెడ్ టెక్నాలజీతో నడుస్తున్న పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలిస్తారు. ఈ హిల్ట్ పాలసీ అమలులో భాగంగానే తాజాగా పరిశ్రమలపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోందని కొందరు భావిస్తున్నారు.

# సైన్స్ పై విద్యార్థులకు ఆసక్తి పెంపొందించాలి

జయశంకర్ భూపాలపల్లి. నవంబర్ 28,

)విద్యార్థులలో సైన్స్ పై ఆసక్తిని పెంపొందించడంతో పాటు నాణ్యమైన విజ్ఞాన విద్యను అందించేందుకు ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టెమ్ ఎడ్యుకేషన్ ఫర్ ఇన్నివేషన్ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం విద్యా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ చాంబర్ లో ప్రథం ఫౌండేషన్ బృందంతో కలిసి, జిల్లాలోని పాఠశాలల్లో సైన్స్ బలోపేతానికి చేపట్టనున్న కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ అంశాలపై అవగాహన పెంచేలా ఆన్లైన్ వీడియోలు, టీచర్లకు ప్రత్యేక గైడెన్స్, స్టెమ్ ఆధారిత బోధన విధానాలు అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు.ప్రథం ఫౌండేషన్ ద్వారా అందించే స్టెమ్ ప్రోగ్రామ్‌ను జిల్లాలోని ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఫౌండేషన్ అందించే బోధన సామగ్రి (మెటీరియల్) అన్ని పాఠశాలలకు చేరే విధంగా జిల్లా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

# మెగా సిటీగా హైదరాబాద్

హైదరాబాద్, నవంబర్ 28,

నవాబుల కాలం నాటి భాగ్యనగరం మరో చారిత్రక మలుపు తిరగబోతోంది. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ , ఇకపై బృహత్ నగరంగా అవతరించనుంది. అవుటర్ రింగ్ రోడ్ (ాఖీఖీ) ను ప్రామాణికంగా తీసుకుని, దాని లోపల, ఆనుకుని ఉన్న 27 నగర, పురపాలక సంఘాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పట్టణీకరణ చరిత్రలోనే ఇది ఒక కీలక ఘట్టం అని చెప్పొచ్చు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం, నగర భౌగోళిక, రాజకీయ, పరిపాలనా స్వరూపాన్ని పూర్తిగా మార్చేయనుంది.హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తున్న 27 పట్టణ స్థానిక సంస్థలు ఇప్పుడు జీహెచ్ఎంసీలో అంతర్భాగం కానున్నాయి.

1. బండ్లగూడ జాగీర్ 2. బోడుప్పల్ 3. పీర్జాదిగూడ

4. మీర్‌పేట్ 5. జవహర్‌నగర్ 6. నిజాంపేట్ 7. బడంగ్‌పేట్ 8. మణికొండ

9. నార్సింగి 10. శంషాబాద్ 11. తుర్కయంజాల్

12. పెద్ద అంబర్‌పేట్ 13. ఆదిభట్ల 14. తుక్కుగూడ 15. జల్‌పల్లి 16. దుండిగల్ 17. మేడ్చల్ 18. దమ్మాయిగూడ 19. నాగారం 20. పోచారం 21. ఘట్‌కేసర్ 22. గుండ్ల పోచంపల్లి 23. తూంకుంట 24. కొంపల్లి

25. బొల్లారం 26. తెల్లాపూర్ 27. అమీన్‌పూర్

ఈ మహా విలీన ప్రక్రియ పూర్తయితే హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద నగరాల్లో ఒకటిగా, కొన్ని చిన్న రాష్ట్రాల జనాభాతో సమానంగా ఎదగనుంది. ఈ బృహత్ నగరం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి సహా మొత్తం 5 జిల్లాల పరిధిలో విస్తరించి ఉంటుంది. 47 మండలాలు, 311 గ్రామాలతో కూడిన ఈ కొత్త నగర పరిధిలో ఏకంగా 6 పార్లమెంటు స్థానాలు, 28 అసెంబ్లీ స్థానాలు ఉండటం గమనార్హం. అంటే రాష్ట్ర రాజకీయాల్లో సగానికి పైగా ప్రభావం ఈ ఒక్క నగరానిదే కానుంది. ప్రస్తుతం 1.45 కోట్లుగా ఉన్న జనాభా, ఓఆర్ఆర్ వరకు విస్తరిస్తే 1.70 కోట్లకు చేరుతుంది. రాబోయే జనగణన నాటికి ఇది 2 కోట్లను దాటే అవకాశం ఉందని అంచనా.బడంగ్‌పేట్, నిజాంపేట్, మణికొండ వంటి ప్రాంతాలు ఇప్పటికే అధిక జనసాంద్రతతో కిక్కిరిసిపోయాయి, కానీ మౌలిక వసతుల్లో కోర్ సిటీతో పోటీపడలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో నగర ప్రజలందరి నుంచి వసూలు చేసే పన్నుల్లో వ్యత్యాసాలు లేకుండా చూడటం ముఖ్యం. ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రతి ప్రాంతానికి జీహెచ్ఎంసీ స్థాయి డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరాను అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. వేర్వేరు మున్సిపల్ చట్టాల వల్ల వస్తున్న ఇబ్బందులను తొలగించి, ఒకే గొడుగు కిందకు పాలనను తీసుకురావడం ద్వారా పరిపాలన సౌలభ్యం కలుగుతుందివచ్చే ఏడాది ఫిబ్రవరితో ప్రస్తుత జీహెచ్ఎంసీ పాలకవర్గం పదవీకాలం ముగుస్తుంది.

అయితే, ఈ లోపు ఎన్నికలు జరిగే అవకాశం లేదు. 27 మున్సిపాలిటీల విలీనానికి అవసరమైన జీహెచ్ఎంసీ చట్టం, తెలంగాణ మున్సిపల్ చట్టాల' సవరణలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ నిర్ణయంతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ జోన్ మొదలుకొని, ఐటీ కారిడార్‌లోని తెల్లాపూర్, నిజాంపేట్ వరకు, అలాగే ఉప్పల్ వైపున్న పీర్జాదిగూడ, ఘట్‌కేసర్ వరకు అంతా ఒకే మహానగరంగా మారుతుంది. ఇది అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, ఇప్పటికే సిబ్బంది కొరత, నిధుల లేమితో సతమతమవుతున్న జీహెచ్ఎంసీ, కొత్తగా వచ్చి చేరే ఈ 27 ప్రాంతాల భారాన్ని, అక్కడి ప్రజల ఆకాంక్షలను ఎలా నెరవేరుస్తుందనేదే రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు.

## మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు

ఆధునిక సమాజంలో
క్రూరత్వం రాక్షసత్వం
పెట్రేగి పోతుంది
మానవత్వం మంట
కలిసే సంఘటనలు
నిత్యకృత్యమైనాయి
క్షణికావేశంలో ప్రాణాలు
ఆహుతౌతున్నాయి
బలహీనతలు
రాక్షస ప్రవృత్తి
పెట్రేగి మానవుడు
దానవుడైజి
అకృత్యాలకు
అనర్థాలకు
హత్యలు
అత్యాచారాలు
దోపిడీ
దమనకాండలకు
ఆజ్యం పోసే
అల్లరిమూకల
ఆందోళనలు
ఊపందుకున్నాయి
అహంకారం
అహంభావం
పురుషాధిక్యత
స్త్రీఆధిక్యత
ఆధిపత్య
ధోరణులు
సామాజిక
రుగ్మతలుగ
మారాయి
సామాజిక చింతన
నిర్వీర్యమైజి
ప్రేమానురాగాలుజి
మానవ సంబంధాలు
మసకబారి
కృత్రిమంగా
మారాయి
మనిషిలో క్రూరత్వం
ప్రభలిజి
కరుణ దయ క్షమా
గుణం నశించిస్వార్థం
అహం అసూయ
ద్వేషాలు ఏహ్యాభావం
కులాధిక్యత
రాజ్యమేలుతుంది
పెరిగిన సాంకేతికత
సృజనాత్మకతను
పెంచింది
అన్వేషణ ధోరణి
పెరిగింది
మానవుల మధ్య
దూరాన్ని పెంచింది
మానవ సమాజం
విచ్ఛిన్నత వైపు
మొగ్గుచూపింది
మద్యం మాదక
ద్రవ్యాలు డ్రగ్స్
వినియోగం
సోషల్ స్టేటస్
అయ్యింది

సామ్రాజ్యవాదం
ప్రపంచీకరణ
యాంత్రీకీకరణ
మనిషిలో వేగాన్ని
పెంచింది
అవగాహన ఆర్థతను
తుంచింది
మానవ ప్రవృత్తి
పోలికలు పోటీల
విషవలయంలో
చిక్కుకు పోయింది
మానవ ప్రవృత్తి
కలుషితమైజి
స్వతంత్ర జీవితం
అలవాటైంది
సమిష్టి తత్వం
అంతరించి
వ్యక్తి స్వార్థం పెరిగింది
బాధలు షేరింగ్ లేక
కేరింగ్ కరువై
ఆందోళనలు
ఆస్తులైనాయి
ఆత్మహత్యలే
శరణ్యమైనాయి
అలుకలు
సంపదైనాయి
మానవత్వం
మరిసిన మనిషి
తల్లి చెల్లి అన్న
బార్య భర్త అన్న
వావి వరుస మరిచి
మనిషినిమట్టు పెట్టి
శరీరభాగాలు వేరుచేసి
వికృతానంధం పొందే
సంస్కృతిని
అడ్డుకోవాలి
మీడియా సినిమా
నైతిక విలువలను
ప్రసారం చేయాలి
మనో నిగ్రహం
మనోధైర్యం
మానవ ప్రగతికి
పురోగతికి సోపానం
కావాలి
భారతీయ సంస్కృతి
వారసత్వం
ఉమ్మడి కుటుంబాలు
పునరుద్ధరణతో
మమత మానవీయతా
పరిమళాలు వెదజల్లే
ఆత్మీయత అనురాగ
సౌధాన్ని నిర్మిద్దాం

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
9440245771



# చెక్ డ్యామ్ పేలుడు ఘటనపై జ్యూడిషియల్ విచారణ చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి ఇచ్చిన మాజీమంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్, నవంబర్ 28(భారతశక్తి ప్రతినిధి):

జమ్మికుంట మండలం తనుగుల చెక్ డ్యామ్ పేలుడు ఘటనపై జ్యూడిషియల్ విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేలుడు ఘటనకు సంబంధించి నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ పమేలా సత్పతికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే లు సుంకే రవిశంకర్ లతో కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం గంగుల మీడియాతో మాట్లాడుతూ జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులోని మానేరు నదిపై గల చెక్ డ్యామ్ ను ఇసుక మాఫియాకు చెందిన కొందరు చెక్ డ్యాంను పేల్చి వేశారని.. ఈ ఘటనకు సంబంధించి జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీ బృందం ఆధ్వర్యంలో చెక్ డ్యామ్ పరిశీలనకు వెళ్లామని.. ప్రమాదవశాత్తు జరిగిన ఘటన కాదని. ఎవరో కావాలనే పేల్చినట్టు ఆనవాళ్లు లభించాయని భావించారు. ఘటనకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్ ను కలిసి జ్యుడీషియల్ ఎంక్వయిరీ కోరామని అన్నారు. ఈ ఘటనపై డిఇ పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇప్పటివరకు కేసులో ఎలాంటి పురోగతి లేదని, బాధ్యులు తప్పించుకునే అవకాశం ఉంటుందని భావించి ప్రభుత్వంపై అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమం చేపట్టినట్టు పేర్కొన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టును బహిర్గతం చేయాలని కోరారు.

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఎమ్మెల్యేల బృందంతో కలిసి త్వరలోనే రాష్ట్ర డిజిపి కి, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి కేంద్ర హెూంశాఖ మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

చెక్ డ్యాములు అనేవి రాష్ట్ర, దేశ సంపదని.. ఈ సంపదను ధ్వంసం చేస్తే అతిపెద్ద నేరంగా పరిగణించి ఘటనకు పాల్పడిన బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు.

చెక్ డాం నిర్మాణం నాణ్యత లేదని కొంతమంది చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని.. లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని కూడా తట్టుకొని నిలబడి వరద లేని సమయంలో కూలిపోవడం ఇది కచ్చితంగా పేల్చివేసినట్టే భావిస్తున్నామన్నారు.

అక్కడి స్థానిక రైతులు కూడా అర్థరాత్రి పెద్ద శబ్దం వచ్చి డ్యాం పేలిపోయినట్టు తెలిపారని గుర్తు చేశారు.

గతంలో హుస్సేనిమియా వాగు పై చెక్ డ్యామ్ ను పేల్చివేతకు ప్రయత్నించిన నిందితులను స్థానిక ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారని..వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారిని ప్రభుత్వం కటినంగా శిక్షించి ఉండి ఉంటే నేడు

ఈ ఘటన జరగకపోయేదని అన్నారు. పేలుళ్లకు పాల్పడితే రాష్ట్రం లో ఒక చెక్ డ్యాం కూడా మిగలదన్నారు. ఇసుక ఎక్కడ ఉ ంటే అక్కడ పేలుళ్లు జరుగుతున్నాయన్నారు. చెక్ డ్యాంలు రాష్ట్ర దేశ సంపద అని వాటిని పేల్చివేస్తే అతి పెద్ద నేరంగా పరిగణించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక గొప్ప కార్యక్రమం తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రాజెక్టులలో నీరు నింపారని. కరీంనగర్ జిల్లాలో 27 చెక్ డ్యాం ల నిర్మాణం చేపట్టారని.. పారే నీరును నిలిపి నిలిచి ఉన్న నీరు భూమిలోకి ఇంకే విధంగా చెక్ డాంల నిర్మాణం చేపట్టి నీరు భూమిలోకి ఇంకే విధంగా చర్యలు తీసుకున్నారని.. తద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు నీటికీ కొదవ లేకుండా భూమికి బరువైనంత పంటలు పండించిన



విషయాన్ని గుర్తు చేశారు. మా ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు చేపడితే.. ఈ ప్రభుత్వంలో కూల్చివేతలు పేల్చివేతలు జరుగుతున్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ...చెక్ డ్యాం ను పేల్చినట్టు ఆనవాళ్లు ఉన్న వీడియోలు కాంగ్రెస్ నాయకులే నాకు పంపారని. అక్కడి ప్రజలు కూడా పెద్ద శబ్దం వచ్చి డ్యాం పేలిపోయినదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. పేలుడు ఘటనకు సంబంధించిన బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణ, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్ లు ఐలెందర్ యాదవ్, ఎడ్ల అశోక్, జంగిలి సాగర్, దుర్శేడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, నాయకులు కర్ర సూర్య శేఖర్, నేతి రవివర్మ, మీడిదొడ్డి నవీన్, వోడ్నాల రాజు , పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, చేతి చంద్రశేఖర్, రాజు, ఆరే రవి, నాయకురాలు గంటల రేణుక పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన బిఎల్ పి,బిఎల్ ఎఫ్, బిసి సంఘాల నాయకులు



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 28: కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం వద్ద "బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్ పి)బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ ఎఫ్), బిసి సంఘాల ఆద్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే 135,వ వర్ధంతి సందర్భంగా విగ్రహంకు పూల దండ వేసి ఘనంగా నివాళులు తెలిపారు.

అనంతరం బిఎల్ పి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు, సిరిగాద సిద్దిరాములు, బిసి సంఘాల పేడ రేషన్ నాయకులు వడ్ల సాయి కృష్ణ, బిసి సంఘాల నాయకులు, సాప శివరాములు, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు మాట్లాడుతూ,ఆధునిక భారత సామాజిక విప్లవ నిర్మాత మహాత్మా జ్యోతి బా పూలే అందుకో కోట్లాదిమంది బహుజన శ్రామిక ప్రజల స్వయంగౌరవ పోరాట జేజేలు.నేడు మహాత్మా జ్యోతి బా పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులు అర్పిద్దాం.జై భీం లాల్ సలాంలతో ఈ కార్యక్రమంలో బిఎల్ ఎఫ్ నాయకులు, గంగమణీ, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## భైంసా పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

### "ప్రతి గ్రామం – ప్రతి పౌరుడు%ౌ%నేర నివారణలో భాగస్వామి కావాలి పట్టణ సీఐ గోపీనాథ్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 28 (భారత శక్తి): జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల దిశానిర్దేశాల మేరకు శుక్రవారం భైంసా పట్టణంలోని బట్టి గల్లి కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనుమతులు లేకుండా నడుపుతున్న ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడమైనది. ఈ సందర్భంగా భైంసా ఇన్స్పెక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ %–%సైబర్ నేరాలు, నిషేధిత మత్తు పదార్థాల వినియోగం,సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత,మద్యం సేవనం, మైనర్ల చేత వాహనాల నడపడం వంటి సామాజిక మలినతలపై విపులంగా వివరణనిచ్చారు. అలాగే ఆస్తి సంబంధ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం అని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భైంసా ఇన్స్పెక్టర్ గోపినాథ్ తో పాటు,ఎస్ఐ సుప్రియ, పోలీస్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మరో రెండు నెలలు పాటు పొడిగింపు

విజయవాడ, నవంబర్ 28(భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01.2025 నుండి జనవరి 31, 2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నవంబర్, 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పని చేయు చున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01. 2025 నుండి జనవరి 31, 2026 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు తెలియజేశారు.


## డాక్టర్ డీ స్కిన్, హెయిర్, లేజర్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్28:కాజీపేట దేవినగర్ నిట్ దగ్గర సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ డి స్కిన్,హెయిర్,లేజర్ క్లినిక్ హాస్పిటల్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల కారణంగా చర్మవ్యాధులు సోకుతాయని ఇలాంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా చర్మవ్యాధి నిపుణులను సంప్రదించాలని సూచించారు. అందులో భాగంగానే నగరంలో అందరికీ అందుబాటు ధరలకే వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ డీ, స్కిన్, హెయిర్, లేజర్ క్లినిక్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ క్లినిక్ ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్,డాక్టర్ దీప్తి మాట్లాడుతూక్లియర్ స్కిన్ హెయిర్ అండ్ లేజర్ ద్వారా చర్మం,జుట్టు ఆరోగ్య సంరక్షణకు అధునాతన సాంకేతికతను జోడించి తగిన వైద్యాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. క్లియర్ స్కిన్ హెయిర్ అండ్ లేజర్ సెంటర్ అనేది ఒక వన్ స్టాప్ స్పెషాలిటీ స్కిన్, హెయిర్,బాడీ క్లినిక్,పేషంట్ల నిర్దిష్ట చర్మ అవసరాలు, జుట్టు రకాలు,కోరికలను దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల డెర్మటాలజీ, కాస్మటాలజీ,యాంటీ ఏజింగ్ చికిత్సలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సమర్థవంతమైన శాస్త్రీయ చికిత్స పరిష్కారాలను నిర్ధారించే అత్యంత అనుభవజ్ఞులైన చర్మవ్యాధి నిపుణులు, హెయిర్ ట్రాన్స్ప్లాంట్ నిపుణులు,కాస్మటిక్ వైద్యులు,న్యూట్రిషన్ నిపుణుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 49 వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్,సీఐ వెంకటేశ్వర్లు,సాగర్,అనూష శశాంక్,డాక్టర్ మౌనిక, నితీష్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీ-హబ్ ను సందర్శించిన గీతం విద్యార్థులు

### – ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థ ప్రత్యక్ష పరిశీలన



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 28:గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు శుక్రవారం వీ-హబ్ ను సందర్శించారు. మహిళా వ్యవస్థాపకుల కోసం మనదేశంలో మొట్టమొదటి రాష్ట్ర నేతృత్వంలోని ఇంక్యుబేటర్ అయిన వీ-హబ్ ను పారిశ్రామిక సందర్శనలో భాగంగా, విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించి, పలు విలువైన విషయాలను ఆకలింపు చేసుకున్నారు. గీతంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ), మహిళా సాధికారత విభాగం సంయుక్త సహకారంతో ఈ పర్యటనను నిర్వహించారు. వ్యవస్థపకుల క్లబ్ (ఈ-క్లబ్), మహిళా నాయకుల ఫోరమ్ సహకారంతో ఈనెల 24న బూట్ క్యాంప్ నిర్వహించారు. దానికి కొనసాగింపుగానే ఈ పర్యటనను ఏర్పాటు చేశారు. వీ-హబ్ యొక్క ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థను విద్యార్థులకు ప్రత్యక్షంగా పరిచయం కల్పించడం ఈ సందర్శన లక్ష్యం. మహిళల నేతృత్వంలోని స్టార్టప్ లకు మార్గదర్శకత్వం వహించే, ప్రోత్సహించే, సాధికారత కల్పించే కార్యక్రమాలపై విద్యార్థులు విలువైన సమాచారాన్ని పొందారు. వ్యవస్థాపక ఆలోచనలు స్కేలబుల్ వ్యాపార వెంచర్లగా ఎలా అభివృద్ధి చెందుతాయో వారు తెలుసుకున్నారు. అక్కడి వారితో నిర్వహించిన ముఖాముఖిలో, పరిశీలన, ఊహ, సహానుభూతి నుంచి ఆవిష్కరణలు ఎలా ఉద్భవిస్తాయో గీతం విద్యార్థులు పరిశీలించారు. వీ-హబ్ లోని కార్యకలాపాలు వేగవంతమైన ఆలోచన, సమస్య గుర్తింపు, వినియోగదారు-కేంద్రీకృత పరిష్కారాల సృష్టిని ప్రోత్సహించాయి. సహకార బృందాలలో పనిచేస్తూ, విద్యార్థులు త్వరిత నమూనాలను అభివృద్ధి చేయడమే గాక, వాస్తవ-ప్రపంచ సవాళ్ల ద్వారా సృజనాత్మకత ఎలా వృద్ధి చెందుతుందో స్వయంగా పరిశీలించారు. ఈ పిచింగ్ సెషన్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, వారి భావ ప్రకటనా నైపుణ్యాలకు పదును పెట్టడానికి మరింత సహాయ పడింది. వృత్తిపరమైన వాతావరణంలో వ్యవస్థాపకులు ఆలోచనలను ఎలా ప్రభావితం చేస్తారో ఆచరణాత్మకంగా గ్రహించారు. ఈ విద్యార్థి ప్రతినిధి బృందానికి వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్, వెంచర్ కోచ్ లు పార్థసారథి, వినీత్ కుమార్ నాయకత్వం వహించారు. వీ-హబ్ యొక్క ఇంక్యుబేషన్ ప్రక్రియలు, స్టార్టప్ అభివృద్ధికి అందుబాటులో ఉన్న పర్యావరణ వ్యవస్థ ద్వారా విద్యార్థులకు వారు మార్గనిర్దేశం చేశారు. ఇంక్యుబేషన్, మెంటర్ షిప్, నైపుణ్యాభివృద్ధి, మహిళా వ్యవస్థాపకులకు నిధుల లభ్యతలో వీ-హబ్ చూపెడుతున్న చొరవల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. మహిళా సాధికారత సెల్ ప్రతినిధులు డాక్టర్ ఎ.ఫణి శీతల్, డాక్టర్ దుర్గేష్ నందిని ఈ పారిశ్రామిక సందర్శనలో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు.

మొత్తంమీద, పారిశ్రామిక సందర్శన సుసంపన్నమైన, స్ఫూర్తిదాయకమైన అభ్యాస అనుభవాన్ని అందించింది. ఆవిష్కరణ, జట్టుకృషి, నాయకత్వం, సృజనాత్మకతల సమస్య పరిష్కారాన్ని పెంపొందించింది.

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 28:

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టరేట్ లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ



పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని ఆమె సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎం సి ఎం సి కమిటీ సభ్యులు, డి పి ఆర్ ఓ, విజయలక్ష్మి,అడిషనల్ పి ఆర్ ఓ ఏడుకొండలు,మీడియా ప్రతినిధులు,డి పి ఆర్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ వాగు వంతెనను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 28: శుక్రవారం రామారెడ్డి మండలంలోని గంగమ్మ వాగు బ్రిడ్జిని కలెక్టర్ సందర్శించారు. వంతెనకు అనుసంధానమయ్యే రహదారి భాగంలో ఏర్పడిన గుంతలను పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. అధికారులు వంతెన భద్రత, రహదారి పునరుద్ధరణ చర్యలు తక్షణ మరమ్మతుల పై చర్చించి, సంబంధిత శాఖలను వేగంగా చర్యలు తీసుకోవాలని



ఆదేశిస్తూ, రహదారి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తక్షణం పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్శనలో ఆర్అండ్బీ విభాగం నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. మోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రవితేజ, అలాగే రామరెడ్డి మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) పాల్గొన్నారు.

# జిల్లా ల్లో నిర్వహించ బడుతున్న అన్ క్లెయిమ్స్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోండి:జిల్లా కలెక్టర్

వై ఎస్ ఆర్ కడప,నవంబర్ 28(భారత శక్తి):

అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించ బడుతున్న అన్ క్లెయిమ్స్ ఆస్తులపై



ప్రత్యేక శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.

శుక్రవారం జిల్లా సచివాలయం లోని పి జి ఆర్ ఎస్ హల్ నందు జిల్లా కలెక్టర్,ఎల్ డి ఎం జనార్ధనం తో కలసి అన్ క్లెయిమ్స్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు...ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ పాత బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బు ను తిరిగి పొందడానికి ఆర్ బి ఐ సహాయ పడు తుందని తెలిపారు.

# కేటీఆర్ చిత్రపటానికి ఆటో డ్రైవర్లు పాలభిషేకం

వేములవాడ నవంబర్ 28 (భారత శక్తి):వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆటో యూనియన్ నాయకులు సయ్యద్ ఉమర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 5000 ఆటో కార్మికుల సమస్యలను గుర్తించి వారికి ప్రమాద బీమా కల్పించినందుకు మాజీ మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్,సిరిగిరి చందు, జోగినీ శంకరులు వారికి



మద్దతుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆటో యూనియన్ కార్మికులు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు వల్ల ఇప్పటివరకు 200 మంది ఆటో డ్రైవర్లు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను అధికారంలోకి రావడానికి వాడుకుందని ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రతినెలా 1000 రూపాయలు చొప్పున ఆటో డ్రైవర్లకు జీతభత్యం ఇస్తామని చెప్పి మాట తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క ఆటో కార్మికుడి కి 24 వేల రూపాయలు రేవంత్ సర్కార్ బాకీ ఉందని తెలిపారు.ఈ ఫ్రీ బస్సు వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే గతంలో ఆటో కార్మికుల రోడ్ టాక్స్ బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని కొనియాడారు,కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు కూడా పార్టీ లకు అతీతంగా ఉచిత ప్రమాద బీమా నమోదు చేయిస్తామని తెలిపారు. మా ఆటో కార్మికుల భద్రత కోసం తీసుకున్న ఈ నిర్ణయం సంతోషం కలిగించిందని ఆటో యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజద్ పాషా,మహ్మద్ రఫీ,ఎండి వకీల్, మేడిపల్లి రాజు,బొజ్జ సుకుమార్, ఎంఎ. జావీద్,మిఠాయి శంకరయ్య,బోడిగే దుర్గయ్య,పెంట రాజేష్, ఎండి.అలీ షేక్, ఎండి అబ్జల్ పాషా, రుద్రారం లింగయ్య,సుంకపాక దేవరాజు, నవీన్,సుంకపాక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేయబోతున్న జడ్పీ సీఈవో గోవింద్ ను సన్మానించిన అధికారులు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 28 (భారత శక్తి): ఈ నెలాఖరుతో పదవీ విరమణ చేయబోతున్న జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ ను పలువురు జిల్లా అధికారులు సన్మానించారు. శుక్రవారం



ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు జెడ్పి సీఈఓ కు శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందజేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, జెడ్పి సీఈవోగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం తన జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో కలిసి, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, జిల్లా ఖజానా అధికారి సరోజ, సహా పలువురు జిల్లా అధికారులు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర పంటలతో.. నిరంతర లాభాలు..!!

**-ఉద్యాన తోటల్లో.. పూలు, కూరగాయలు, అపరాల పంటలసాగు**

**-సూక్ష్మసహజ పద్ధతుల్లో సత్ఫలితాలు అందుకుంటున్నరైతులు**

**-రోజు వారీ దిగుబడి, ఆదా వ్యయం తో రైతుల ఆర్థిక పరిపుష్టి**



వై ఎస్ ఆర్ కడప,నవంబర్ 28 (భారత శక్తి): జిల్లాలో అంతరపంటల సాగుకు వాతావరణ పరిస్థితులు,నీటి వసతులు, ఈ ప్రాంత నేలలు అనుకూలం గా ఉండడంతో ఆ దిశగా రైతులు మొగ్గు చూపుతున్నారు.ముఖ్యంగా ఒక పంటతో నష్టపోతే రెండో పంట ద్వారానైనా ఆదాయం పొందేందుకు అంతర పంటల సాగు చేస్తున్నారు. ముఖ్యంగా ఉద్యాన పంటలైన పండ్ల తోటల్లో పలు రకాల అంతర పంటలు కొన్ని రోజుల్లోనే మరికొన్ని నెలల్లోనే దిగుబడిని ఇస్తున్నాయి.

రైతులు ఎన్ని పంటలు పండించిన రక రకాల రూపంలో రైతులు నష్టాలు చూస్తూనే ఉన్నారు. వాతావరణ మార్పులు,ప్రకృతి వైపరీత్యాలను అధిగమించి వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవడానికి సాగుబడిలో రైతులు అనేక పద్ధతులు అవలంభించాల్సి ఉంది. పెరిగిన వ్యవసాయ పెట్టుబడుల దృష్ట్యా.. సేద్యం కష్ట సాధ్యమైన నేపథ్యంలో సాధారణ పంటకు తోడు.. మరో ఆదాయ మార్గంగా అంతర పంటలపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. అంతర పంటలుగా వాణిజ్య పంటలైన అపరాల పంటలను, వివిధ రకాల కూరగాయలు, పూల సాగు చేపట్టి లాభాలు ఆర్జిస్తున్నారు.

వైఎస్ఆర్ కడప జిల్లాలో.. 45, 214 హెక్టార్లలో వివిధ రకాల వ్యవసాయ పంటలు, 58,382 హెక్టార్లలో ఉద్యాన పంటలు, సాగులో ఉండగా.. దాదాపు 20% వ్యవసాయ, 60% పైగా ఉద్యాన పంటల్లో.. అంతర పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలోని కమలాపురం, పులివెందుల,మైదుకూరు నియోజకవర్గాల్లోని మండలాల్లో అధికశాతం ప్రధాన ఉద్యాన పంటల్లో అంతర పంటలుగా వ్యవసాయ, ఉద్యాన పంటలను అధికంగా సాగు చేస్తున్నారు. అధికంగా ఉద్యాన పంటలైన పండ్ల తోటల్లో.. అంతర పంటగా వ్యవసాయ పంటలైన కంది, మినుము, పెసర, తదితర పంటలతో పాటు.. ఉద్యాన పంటలైన కూరగాయలు, పూల తోటలు, ఆకు కూరలు పండిస్తున్నారు. వీటితోపాటు మరోవైపు పశుగ్రాసాన్ని కూడా సాగుచేస్తూ.. పాడి పశువుల దానా కోసం పెట్టుబడి ఖర్చును కూడా తగ్గిస్తున్నారు. ఈ స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ద్వారా.. రోజువారీ దిగుబడి, మార్కెట్ లో రోజువారీ ఆదాయంతో పాటు ఇంటి అవసరాలు అన్నీ తీరుతాయి.

బహుళ ప్రయోజనాలు

వాతావరణం ఎప్పుడు మారుతుందో తెలియదు. ప్రతికూల పరిస్థితులు ఎలా ముంచుకొస్తాయో ఊహించలేం.. ఏ తెగులు ఎప్పుడు, ఏ పంటను ఆశిస్తుందో అంచనా వేయలేం.. ఎంతనష్టం కలిగిస్తుందో బేరీజు వేయలేం.. వీటన్నింటికీ ఒక్కటే పరిష్కారం. అంతర పంటలతో భూములకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. రెండు పంటల ఆదాయం వల్ల రైతులకు ఆర్థిక భరోసా పెరుగుతుంది. ప్రతికూల పరిస్థితుల్లో ఒక పంట అయినా చేతికి వస్తుంది. భూమిలో పోషకాల వినియోగం తగ్గుతుంది. కలుపు బెడద తప్పుతుంది. నేలకోతకు ఆస్కారం ఉండదు. భూసారాన్ని కాపాడుకోవచ్చు. నత్రజని శాతం పెరుగుతుంది. పప్పుధాన్యాల సాగుతో భూసారాన్ని మరింత పెంచుకోవచ్చు. ప్రధాన పంటలను ఆశించే చీడపీడలను అరికట్టవచ్చు. సహజవనరులను ఎక్కువ మొత్తంలో వినియోగించు కోవచ్చు. ఎరువుల వినియోగం తగ్గుతుంది. ప్రధాన పంటపై ఆశించే చీడపీడలను అరికట్టవచ్చు.

అంతర పంటలతో మెరుగైన ఫలితాలు..!

– టీ. నారాయణమ్మ, రైతు, వేంపల్లె రూరల్.

వ్యవసాయం అంత లాభసాటి గా లేక పోయినప్పటి కి భూమిని నమ్మిన రైతుగా అనేక పంటలు వేసి నష్టాలను చవి చూస్తున్నాం. అంతర పంటల వల్ల కొంత మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. మాకు ఉన్న 3.5 ఎకరాల భూమిలో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయంతో 350 చీనీ చెట్లను పెంచుతున్నాను. ఇప్పటికీ చీనీ చెట్లకు నాలుగు సంవత్సరాలయింది. చెట్టుకు చెట్టుకు ఉన్న ఖాళీ స్థలం అంతర పంట వేసుకోవడానికి అనుకూలంగా ఉండడంతో.. స్వల్పకాలిక పంటగా మినుము వేశాను. దాంతో పాటు పూల మొక్కలు, ఆకు కూరలు, కొత్తిమీర తదితర 10 రకాల పంటలను సాగు చేస్తున్నాను.



చీనీ చెట్లు కూడా కాపు పట్టాయి. నా ఇంట్లో కూరగాయలు కొనాల్సిన పనిలేదు. ఇంకా మార్కెట్ లో కూడా అమ్ముతున్నాను. సేంద్రియ వ్యవసాయంతో పండించిన కూరగాయలకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది. పొట్టేళ్ళు, గేదెలకు కూడా పచ్చిక దానా సరిపోతోంది. చుట్టూ అరటి చెట్లు కూడా వేసాను. స్వల్పకాలిక పంటలు వేయడం వల్ల తక్కువ సమయంలోనే అంతర పంట దిగుబడి లాభం.. మరో పంట పెట్టుబడికి నగదుగా సమకూరుతుంది. ప్రకృతి వ్యవసాయ విభాగంలో ఐసిఆర్ పి గా పని చేస్తూ మా గ్రామంలోని చాలామంది రైతులకి ప్రకృతి వ్యవసాయం పై ప్రోత్సాహాన్ని అందిస్తున్నాను. నా ద్వారా మా చుట్టు పక్క గ్రామస్థులు కూడా.. అంతర పంటలను ప్రకృతి సాగు విధానంలో పండిస్తున్నారు. మా వారితో కలిసి కూలీలు లేకుండా పంటలను చేసుకుంటున్నాం. ఒక్క కుమారుని ఇంజనీరింగ్ చదివించాం, ఉద్యోగంలో కూడా స్థిరపడ్డాడు. వ్యవసాయ అధికారుల సలహాలు, మెలకువలు పాటిస్తూ, భూమిని నమ్ముకుని సహజ పద్ధతిలో సాగుబడి చేస్తున్నాం.. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాం.

– టీ. నారాయణమ్మ, రైతు, వేంపల్లె రూరల్.

–జిల్లాలో అంతర పంటల సాగును ప్రోత్సహిస్తున్నాం: జిల్లా కలెక్టర్

# రైతు ఉత్పాదక సంస్థలను బలోపేతం చేయాలి:

## -జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

వై ఎస్ ఆర్ కడప, నవంబర్ 28 (భారత శక్తి): రైతు ఉత్పాదక సంస్థ(ఎఫ్.పి.ఓ.)లను బలోపేతం చేసే దిశగా సంబందిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డిఎంసి సభ్యులను ఆదేశించారు.

శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అయిన రైతు ఉత్పాదక సంస్థల ఏర్పాటు, యాజమాన్యం అనే అంశంపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సభ్యుల సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న రైతు ఉత్పాదక సంఘాల(ఎఫ్.పి.ఓ.)ను బలోపేతం చేసే దిశగా సంబందిత అనుబంధ శాఖలు కృషి చేయాలని డిఎంసి సభ్యులను ఆదేశించారు. ఉత్పత్తి అనుకూలతలను గుర్తించి, అనుబంధ విభాగాలు, ఇతర వాటాదారుల మద్దతుతో ఆయా ఎఫ్.పి.ఓ.లను అభివృద్ధి చేసేందుకు.. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో సేవాదృక్పదంతో నడిచే ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. మినీ మార్కెట్ గా ఎదిగే అవకాశాలు ఉన్న ఎఫ్ పి వోలను అభివృద్ధి చేసేందుకు వ్యవసాయ శాఖ దృష్టి సారించాలన్నారు. ఈ ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటులో గిరిజన, వెనుకబడిన బ్లాక్‌లకు ప్రాధాన్యత ఇస్తూ.. పంటల ఉత్పత్తుల మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, రైతుల ఆర్థిక పరిపుష్టికి సహకారం అందించేలా దృష్టి సారించాలన్నారు.

జిల్లాలో ప్రస్తుతం 37 ఎఫ్.పి.ఓ.లు నడుస్తున్నాయని అయితే.. "%ూఅవ ఱఱర్‌తీఱష్‌ - ూఅ ్రాతీశీసబష్‌% (ఒక జిల్లా నుండి ఒకే ఉత్పాదకం)" అనే కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యతా విధానంను అనుసరించి.. ఆ ప్రాంతంలో విస్తృతంగా ఉత్పాదకత ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అధిక దిగుబడిని ఇస్తున్న నాణ్యమైన అరటి, చీనీ పంటను జిల్లా ప్రధాన ఉత్పాదకంగా గుర్తించి దిగుబడి, మార్కెటింగ్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం జిల్లాలోని ఆయా




పంటల ఉత్పాదక మండలాలను క్లస్టర్లుగా ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అత్యధిక ఉత్పాదకాలు ఏవైతే ఉన్నాయో.. వాటి మార్కెటింగ్, అమ్మకాలు ప్రజలకు సరళంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సేంద్రియ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ, అందుకు అనుగుణంగా ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాన్ని కూడా కల్పించాలన్నారు.

ప్రస్తుతం నిర్వహణలో ఉన్న 37 ఎఫ్.పి.వో.ల నిర్వహణ పనితీరు,ఏయేకార్యక్రమాలను చేపడుతున్నారు, రైతులకు ఏవిధంగా ఉపయోగ పడుతున్నాయి. రైతులకు, ప్రభుత్వానికి, జాతీయ బ్యాంకు ప్రతినిధులకు ఎలా సహకారం అందిస్తున్నారు. వ్యవసాయ రంగంలో రైతుల ఆర్థిక ఎదుగుదలకు ఎలాంటి వాణిజ్య పరమైన అవకాశాలను చూపిస్తున్నారు, కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారా, స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నారా, రైతుల పంటలకు సరైన మార్కెటింగ్ కల్పిస్తున్నారా.. అనే అంశాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి, నాబార్డు ఎజిఎం లు ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో.. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, ఎల్.డి.ఎం. జనార్ధనం, నాబార్డు ప్రతినిధులు, ఎపిఎంఐపి పిడి వెంకటేశ్వర రెడ్డి, ఉద్యానవన శాఖ డిడి సతీష్ కుమార్, ప్రకృతి సాగు సిపిఎం ప్రవీణ్ కుమార్, పశు సంవర్ధకశాఖ, అనుబంధ శాఖల అధికారులు,బ్యాంకు అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 30 న వైబ్రాంట్ అకాడమీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్:

## డైరెక్టర్ చిట్టెటి రాజేందర్ రెడ్డి వెల్లడి

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్28:

హనుమకొండ నక్కలగుట్ట లోని వైబ్రాంట్ అకాడమీ కోటా రాజస్థాన్ ఆధ్వర్యంలో ఈనెల 30న స్కాలర్ షిప్ ఎర్లీ అడ్మిషన్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు వైబ్రాంట్ అకాడమీ డైరెక్టర్ చిట్టెటి రాజేందర్ రెడ్డి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అట్టి బ్రోచర్ ఆవిష్కరణ చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న అత్యంత ప్రతిభ కల విద్యార్థులు తమ ఉన్నతమైన లక్ష్యం కోరకు వైబ్రాంట్ అకాడమీ నిర్వహించే టాలెంట్ టెస్ట్ లో పాల్గొని వారి సృజనాత్మక శక్తిని నిరూపించుకోవాలని



కోరారు.దేశంలోనే అగ్రగామి సంస్థ అయిన వైబ్రాంట్ అకాడమీ లోని వేల సంఖ్యలో విద్యార్థిని,విద్యార్థులు ఐఐటీ,నీట్ లలో సీట్లు సాధించారని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు గొప్ప అవకాశంగా భావించి టాలెంట్ టెస్ట్ కు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.మొదటి ఐదు ర్యాంకులు సాధించి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు ఉచితమని తెలిపారు.అనంతరం టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మార్కుల ఆధారంగా ట్యూషన్ ఫీజు రాయితీ ఉంటుందని డైరెక్టర్ రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్ శేషు కుమార్, అకాడమీ హెడ్ రామకృష్ణ,ఎజిఎంలు గుండాల రాజు,మాలోత్ నారాయణ సింగ్, దండు రాజు,కో ఆర్డినేటర్ రాము,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్, నవంబర్ 28(భారత శక్తి):గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామ మరుపాక అనిత %-% శివ దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ?5 లక్షల ఆర్థిక సహాయంతో గృహ నిర్మాణాన్ని పూర్తిచేసుకున్నారు. వినూత్న రీతిలో ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే



నాగరాజు ల చిత్రపటాలతో కొత్త గృహానికి నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఆయన, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ఇలాంటి కుటుంబాలకు చేరడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.తదనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ"ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా గృహరహితులకు ఇళ్లు కల్పించేందుకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా వేలాది కుటుంబాలకి సొంతిల్లు కలనే నిజం అవుతోంది. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతతో పాటు వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందించిన సాయం సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి," అన్నారు.అలాగే గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణకు సమగ్ర ప్రణాళికతో పనిచేస్తామని, ప్రతి ఇంటి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. గృహ ప్రవేశం చేసిన మరుపాక అనిత - శివ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్పోలు రవి, మారుతా రవి, రమేష్ రెడ్డి అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# “నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు రేవూరి, నాగరాజు, చైర్మన్లు మార్నేని, ఇనుగాల

వరంగల్, నవంబర్ 28(భారత శక్తి):వరంగల్ జిల్లా గీసుకొండ క్రాస్ లోని పిఎస్ఆర్ గార్డెన్ నందు టిపిసిసి అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి కుమారుడు నితిన్ -దివ్య ల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, టీజీ క్యాబ్ ఛైర్మన్ రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి లతో పాటు కలిసి ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సాగు మెళకువలు పాటించాలి: వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్



కడప, నవంబర్ 28(భారత శక్తి): అన్నదాతల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయ సహకారాన్ని అందిపుచ్చుకుని సాగు విధానాల్లో మెళకువలు పాటిస్తేనే రైతులు వ్యవసాయంలో ఫలిస్తారని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “రైతన్నా.. మీకోసం” కార్యక్రమంలో భాగంగా 4వ రోజు జిల్లాలోని వేముల మండలం వి.కొత్తపల్లె గ్రామంలో రైతుల ఇంటి వెళ్లి రైతు సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన కరపత్రాలను ఆయాన రైతులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా 4వ రోజు వరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,46,471 మంది రైతు కుటుంబాలను సందర్శించడం జరిగిందన్నారు.అన్నదాత సుఖీభవ, సబ్సిడీ విత్తనాల పంపిణీ తదితర అంశాలతో పాటు.. ప్రస్తుత రబీ సీజన్లో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై రైతులతో చర్చించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మసేద్య, పశుసంవర్ధక శాఖ, డ్వామా, అనుబంధ శాఖల అధికారులు, గ్రామస్థాయి అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుళ పంటల సాగు భళా..!!

## రైతు నుండి మార్గదర్శిగా ప్రతాప్ రెడ్డి ప్రేరణాత్మక ప్రయాణం

-ప్రకృతి సాగుతో 100 మంది రైతులకు స్ఫూర్తి



కడప, నవంబర్ 28(భారత శక్తి): తల్లిదండ్రుల నుండి వారసత్వంగా వచ్చిన 1.39 ఎకరాల కొద్దిపాటి భూమిలో సూక్ష్మ సేటీ సాగు విధానంలో వ్యవసాయం, ఉద్యాన పంటలను కలిపి తనకు వచ్చిన ఆలోచనతో బహుళ పంటలను సాగు చేస్తూ మంచి లాభాలను ఆర్జిస్తున్నారు వేంపల్లె మండలం పాములూరు గ్రామానికి చెందిన రైతు ఎం. ప్రతాప్ రెడ్డి. సాధారణ రైతుగా వ్యవసాయంలో అడుగిడిన ఆయన ప్రస్తుతం 100 మంది రైతులకు మార్గదర్శిగా నిలిచి.. జిల్లా రైతాంగానికే ఆదర్శంగా నిలిచారు.

సాగు ప్రస్థానం ఇలా...

కేవలం పంటలను సాగు చేయడమే కాదు వేసిన ప్రతిపంటలోనూ లాభాలు వచ్చే విధంగా ప్రణాళికబద్దంగా వ్యవసాయం చేస్తున్నాడు. రతు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలు, సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకుంటూ.. వ్యవసాయ సాగులో వెనుకడుగు లేకుండా ముందుకు సాగుతున్నారు. వాతావరణ పరిస్థితులతోపాటు, మార్కెట్ మీద కూడా అవగాహన ఉన్న ఆయన.. గతంలో పరంపరాగత రసాయనిక సాగు పద్ధతులను అనుసరిస్తూ వ్యవసాయం చేస్తూ వచ్చారు. 2016 వరకు ఈ రీతినే సాగు చేసిన ఆయన వేంపల్లి %×జ౯ా% గా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కాసిమ్, నాగ శేషయ్యల మార్గదర్శకత్వంలో ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను గ్రహించారు. నేల ఆరోగ్యం, పంట నాణ్యత, అలాగే మనిషి ఆరోగ్యం మెరుగుపడే అంశాలను వివరించడంతో ప్రేరణ పొందిన ఆయన ప్రకృతి వ్యవసాయాన్ని 2016 లో ప్రారంభించారు.

ప్రకృతి వ్యవసాయ విధానాలను పట్టుదలతో అమలు చేస్తున్న ప్రతాప్ రెడ్డి పనితీరును గుర్తించి, 2018 సంవత్సరంలో ఆయనను ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ అధికారులు ఆయనను వేంపల్లి %×జ౯ా%గా ఎంపిక చేశారు. %×జ౯ా% గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ప్రతాప్ రెడ్డి ఇప్పటి వరకు 80 నుండి 120 మంది రైతులను ప్రకృతి వ్యవసాయానికి మార్చడంలో కీలక పాత్ర పోషించారు.

మొదట్లో ప్రధాన పంటగా స్వీట్ ఆరెంజ్ సాగు చేస్తూ, దాని పంట కాలం ఎక్కువ కావడంతో మధ్యలో ఆర్థిక ఇబ్బందులు రాకుండా బంతి, కంది మొక్కలు , వాటి మధ్యలో ఆకుకూరలు వంకాయను ఇంటర్‌క్రాప్స్‌గా పండిస్తున్నారు. అలాగే బోర్డర్ క్రాప్స్‌గా బొప్పాయి, మునగ, సీతాఫలం, కొబ్బరి చెట్లు నాటారు. దీంతో వ్యవసాయం లాభదాయకమవడమే కాకుండా భూమి పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తోందనే నిజాన్ని సొంత గ్రామస్థులకే కాకుండా చుట్టూ పక్కల గ్రామ రైతులకు కూడా తెలిసేలా చేశారు.

బహుళ పంటల ద్వారా.. పంటకు అయ్యే పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు, పంట ఆరోగ్యం మెరుగుపడేందుకు ద్రవ జీవామృతం, ఆగ్నాస్త్రం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి ప్రకృతి ద్రావకాలను వినియోగిస్తున్నారు. వీటి వాడకంతో నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి, నేల ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా, రసాయనాలు లేని ఆరోగ్యకరమైన దిగుబడి కూడా లభిస్తోంది. మరో వైపు సూక్ష్మ నీటిసాగు పద్ధతులు కూడా.. నీటి ఎద్దడిని అధిగమించడానికి, నీటి వృధాను అరికట్టడంలో ఎంతో ఆయనకు ఉపయుక్తం అయింది. సాగుబడి విధానంలో ప్రతాప్ రెడ్డి చూపిస్తున్న నిబద్ధత, రైతుల్లో తీసుకువస్తున్న మార్పు వేంపల్లి మండలంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ఒక ప్రేరణగా నిలుస్తోంది.

పంట సాగులో మెళుకవలు తప్పనిసరి..! : రైతు ప్రతాప్ రెడ్డిఓ

సక్సెస్ వెనుక అనేక అపజయాలు కూడా ఉంటాయన్నది నిజమని అంటున్నారు రైతు ప్రతాప్ రెడ్డి. అందుకే చిన్న రైతులు ఏ పంట వేసినా పలు జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ఏ పంటలను సాగు చేసిన వాటికి సంబంధించి పంట సాగులో మెళుకవలు, మార్కెటింగ్ సదుపాయంతోపాటు వీలైనంత వరకు సేంద్రీయ ఎరువుల సాగు కూడా కీలకమన్నారు. పంటలన్నీ సక్సెస్ అయ్యే అవకాశాలు తక్కువని, కానీ వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న సమయంలో కనీసం రెండు పంటలైనా రైతును నష్టాల నుండి బయట పడేస్తున్నాయంటున్నారు. అన్ని పరిస్థితులు అనుకూలిస్తే రైతులు అన్ని విదాల బాగుంటారు అని చెబుతూ.. ప్రకృతి వైపరీత్యాల పరిస్థితుల నేపథ్యంలో రైతులు చాలావరకు నష్టపోతున్నారు. రైతులు కూడా ఏదో ఒక పంటలో లాభం వచ్చిందని అందరూ అదే పంటను సాగు చేయకుండా, డిఫరెంట్ గా ఆలోచించి పంటలు సాగు చేయాలంటున్నారు. ప్రభుత్వం కూడా రైతులకు మార్కెటింగ్ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలుపుతున్నారు. బహుళ పంటలను సాగు చేసేందుకు అవసరమైన మెళుకవలు, జాగ్రత్తలు తీసుకొనే విషయంలో హార్టికల్చర్ అధికారులు, ప్రకృతి వ్యవసాయ అధికారులు బాగా సహకరిస్తున్నారన్నారు.

బహుళ పంటల వలన లాభాలు..

పెరిగిన ఆదాయం:లి ఒకేసారి అనేక రకాల పంటలు పండించడం ద్వారా ఆదాయం పెరుగుతుంది.

తగ్గిన ఖర్చులు:లి సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పద్ధతులు పాటించడం వలన బయటి నుండి కొనే ఎరువులు, పురుగుమందుల ఖర్చులు తగ్గుతాయి.

మెరుగైన భూసారం:లి అంతర పంటలు, సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల భూమి సారవంతంగా మారుతుంది.

తగ్గిన రిస్క్:లి ఒక పంటకు అనుకూలించని వాతావరణం ఏర్పడినా, ఇతర పంటలు లాభదాయకంగా ఉంటాయి.

సమర్థవంతమైన భూమి వినియోగం:లి చిన్న ఖాళీ ప్రదేశాలను కూడా సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు.

అధిక దిగుబడి:లి పంటల మధ్య సహజీవనం వల్ల, తక్కువ నీటి వాడకం వల్ల దిగుబడి పెరుగుతుంది.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి దిశానిర్దేశం

కరీంనగర్, నవంబర్ 28(భారతశక్తి ప్రతినిధి):

పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం వంటి తదితర అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ పార్టీ



నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తే గెలుపు సాధ్యమన్నారు. పట్టింపులకు పోకుండా పంచాయతీల్లో పట్టు సాధించడంపైననే దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్, గన్నేరవరం మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, పోలు రాము,రమేశ్, మాతంగి అనిల్, బొడ్డు సునిల్, రవీందర్ రావు, శ్రీధర్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి గౌడ్, ఒడ్నాల నర్సయ్య, కె.రాంప్రసాద్,బుర్ర శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళాలోకాన్ని అక్షరాస్యత వైపు నడిపించిన మహాత్ముడే పూలే :సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, నవంబర్ 28(భారతశక్తి ప్రతినిధి):

కుల వివక్షను రూపుమాపిన సంఘసంస్కర్త, పూలే ఆశయాలను కొనసాగించడం కాంగ్రెస్ తోనే సాధ్యమని సుడా




చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కొనియాడారు. డిసిసి కార్యాలయంలో, కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాలర్పించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో ఈ దేశ రూపు రేఖలను మార్చిన మహనీయుడు, విద్య నేర్చుకోవడం ద్వారానే సమాజంలో కుల వివక్షను నిర్మూలించగలం అని నమ్మి తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి ఎన్నో సమస్యలను ఎదుర్కొని దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమం చేపట్టారని,మహిళ లోకాన్ని అక్షరాస్యత వైపు నడిపించిన మహనీయుడు పూలే, అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గురువుగా, అగ్రకులాల చేత అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, సంఘసంస్కర్తగా తత్వవేత్తగా వారు చేసిన సేవలు మరువలేనివి, 1874 ఫిబ్రవరి 12 న శివాజీ సమాధిని వెలికి తీసి ఆయన జయంతి ఉత్సవాలను జరిపిన గొప్ప నాయకుడు జ్యోతిబాపూలే. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆయన చూపిన మార్గాన్ని అన్వేషిస్తూ వారి ఆలోచన విధానాలను ఆశయాలను కొనసాగిస్తుందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులవివక్షను రూపుమాపడంలో విఫలమైందని, కుల మతతత్వ రాజకీయాల పట్ల అవలంబిస్తున్న విధానాలను మానుకోవాలని కోరుతున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, శ్రావణ్ నాయక్ బానోతు, మడుపు మోహన్, పత్తి మధు, కర్ర రాజశేఖర్, కల్వల రామ్ చందర్,వెన్నం రజిత రెడ్డి, అహమ్మద్ అలీ, కుర్ర పోచయ్య, వంగల విద్యాసాగర్, తోట అంజయ్య, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, పెద్ది గారి తిరుపతి,రోళ్ళ సతీష్, గంగుల దిలీప్, ఇమ్రాన్, నాగుల సతీష్,కుంబాల రాజ్ కుమార్, వీర దేవేందర్, విక్టర్, హైమద్, రామిడి తిరుపతి, నూనె గోపాల్ రెడ్డి, మంద మహేష్, మాదాసు శ్రీనివాస్, అనరాస్ కుమార్, బాశెట్టి కిషన్, పర్వత మల్లేశం, నూనె గోపాల్ రెడ్డి, సరిల్ల రతన్ రాజ్, మీసా రమాదేవి, దుబ్బ నీరజ, రవీందర్ రెడ్డి, ఉ రడిలతా, ఆవారు లత, రాచర్ల పద్మ, స్వప్న శ్రీ,విక్రమ్, బషీరుద్దీన్, సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం : ఇల్లందు మాజీ ఎం.ఎల్.ఏ. గుమ్మడి నర్సయ్య

-విద్యారంగంపై ముఖ్యమంత్రి దృష్టిసారించాలి.

-పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్ అనిల్.

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 28: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఇల్లందు మాజీ ఎం.ఎల్.ఏ. గుమ్మడి నర్సయ్య తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని బాబా ఫంక్షన్ హాల్లో జరిగిన నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా 23వ, జిల్లా మహాసభలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో రోజురోజు విద్యా రంగం పూర్తిగా కనుమరుగు పరిస్థితి నెలకొన్నది అన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం, మరోవైపు “రాను రాను రాజు గుర్రం గాడిద అయినట్లు “ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంకు నిధులు తగ్గిస్తూ విద్యారంగం పట్ల సవతి తల్లి ధోరణిని అవలంబిస్తున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరిట కాషాయికరణ, కార్పోరేటీకరణ పరం చేస్తూ విద్యారంగాన్ని అధోగతి పాలు చేస్తున్నయన్నారు. సైంటిఫిక్ విధానాలను తొలగించి మూఢత్వం, మత చాందస విధానాలను ప్రవేశపెట్టి దేశ ప్రజలను అజ్ఞానులుగా చేయడానికి కంకణ బద్దులు అవుతున్నారు అన్నారు. యూనివర్సిటీల్లో మతపరమైన చర్యలు తీసుకుంటూ ప్రగతిశీల భావాలై తమ గాడిని ఎక్కుపెట్టేయ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానలకు వ్యతిరేకంగా కామారెడ్డి మహాసభలను స్ఫూర్తిగా తీసుకొని సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పి.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్. అనిల్ మాట్లాడుతూ, విద్యారంగంపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలని అన్నారు.



విద్యారంగంపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండేళ్లయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించలేదు అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా, స్కాలర్షిప్లను సకాలం ఇవ్వక విద్యార్థులు తీవ్ర నష్టపోతున్నారు అని అన్నారు. గ్రామీణ విద్యపై దృష్టి సారించాల్సిన ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గిస్తు విజయ రంగాన్ని ఎలా గాడిలో పెడతారన్నారు. రాష్ట్రంలోని హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రాష్ట్రంలో సైతం నిరుద్యోగ రోజు పెరుగు పెరిగిపోతూ నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడేలాగా ఉన్నారన్నారు.

కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల అమరత్వంను స్ఫూర్తిగా తీసుకొని కామారెడ్డి మహాసభల ఉత్సాహంతో విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు ఎం. నరేందర్ అధ్యక్షత వహించగా అతిథులుగా హాజరైన సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి ప్రభాకర్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, మాజీ పిడిఎస్యూ నాయకులు పి. పద్మారావ్, కొంగర శ్రీనివాస్, పిడిఎస్యూ జిల్లా ప్రధానకార్యదర్శి జి. సురేష్ లు ప్రసంగించగా, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్. రమేష్, ఎ. ప్రకాష్, డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. అనిస్, ఎఐపికెఎమ్ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఇ. రమేష్, పిడిఎస్యూ రాష్ట్ర నాయకులు రాందాస్, జిల్లా కోశాధికారి నిఖిల్ ,శ్రీకాంత్, రాకేష్ ,ప్రవీణ్, సతీష్, వేణు, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూలే మార్గం అందరికీ ఆదర్శం

హైదరాబాద్ నవంబర్ 28,

మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా అంబర్ పేట్ అలీ కేఫ్ చౌరస్తా వద్ద జ్యోతిబాపులే విగ్రహానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. పూలే వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్ తదితరులు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పిస్తున్న. జ్యోతిబాపులే భౌతికంగా దూరమై 135 సంవత్సరాలు అవుతున్న ఇంకా చరిత్రలో ప్రజల మధ్యలో ఉన్నారంటే ఆయన చూపిన సంస్కరణలు, ఆయన మార్గమే అందరికీ ఆదర్శమని అన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే సమస్యలన్నిటికీ పరిష్కారం విద్యనే బలహీన వర్గాల బిడ్డలు , ముఖ్యంగా స్త్రీలు చదువుకోవాలని నినాదం ఇచ్చిన వ్యక్తి . బలహీన వర్గాలు సమాజంలో అందరితో సమానంగా నిలబడాలన్న దానికి విద్య ముఖ్యం.

ఈ మధ్య కుల సర్వే లో నివేదిక పరిశీలిస్తే ఉన్నత స్థానాల్లో ఉన్న కుటుంబాలు పరిశీలిస్తే డబ్బున్న ,భూమి ఉన్న అవేమీ కాదు విద్యా ఉన్న కుటుంబాలే ఉన్నత స్థాయిలో ఉన్నాయి. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం విద్యా, ఉపాధి, రాజకీయ లలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. మన ప్రాథమిక హక్కు ఆర్టికల్ 14 లో కూడా బలహీన వర్గాలకు అన్యాయం చేయమని ఎక్కడ చెప్పలేదు..ఎక్కడ పరిమితి విధించలేదు. దేశంలో ఎక్కడో వేరే రాష్ట్రంలో ఇందిరా సహాని కేసు ,సుప్రీంకోర్టులో కృష్ణ మూర్తి కేసు ను తీసుకొని 50 శాతం రిజర్వేషన్లు దాటవద్దని చెప్తున్నాయని అన్నారు.

మా పోరాటం వాటిపైనే.. అప్పుడే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు తీసుకోవడం లో ఏమైనా లోపాలు ఉంటే చెప్పండి. బీసీ సంఘాల నాయకులను కోరుతున్న మీ పోరాటం ఉద్యమాలు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు అడ్డంపడుతున్న పార్టీలను నిలదీయాలని అన్నారు.

## కారు, బైకు ఢీ? ఒకరు మృతి

వికారాబాద్ నవంబర్ 28,

కారు బైక్ ఢీ కొన్ని ఒకరు మృతి చెందిన సంఘటన నవాబ్ పేట్ మండల పరిధిలోని మైతాభ్ ఖాన్ గూడ గ్రామం సమీపంలో చేసుకుంది.స్థానికులు డీసీఎం డ్రైవర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం దేవరంపల్లి గ్రామం నుండి మైతాభ్ ఖాన్ గూడ వైపు వస్తున్న బైక్ ను మైతాభ్ ఖాన్ గూడ వైపు నుండి మోమిన్ పేట్ చక్రంపల్లి వైపు అతి వేగంగా వస్తున్న కారు నెం.టి ఎన్ సి 9686కారు టిఎస్ 34సి 8758బైక్ పై వస్తున్న పట్లోళ్ల మహేందర్ రెడ్డి(40)ను ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో బైక్ పైన ఉన్న దేవరం పల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల మహేందర్ రెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. కారు బైక్ ను ఢీ కొట్టడమే కాకుండ ఎదురుగా వస్తున్న డీసీఎంని కూడ ఢీ కొట్టింది. కారు డ్రైవింగ్ చేసిన వారు పారిపోయినట్లు చెప్పారు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.తమ కుమారుడి మృతికి కారణం అయినా వారు వచ్చే వరకు మృతదేహని సంఘటన జరిగిన చోటు నుండి తీసేది లేదని పట్టుపట్టిన మృత్యుని కుటుంబం సభ్యులకు గ్రామస్థులకు పోలీసులు సర్ది చెప్పారు.

# బ్రదర్స్ మధ్య డీసీసి చిచ్చు

నల్గోండ, నవంబర్ 28,

తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త డీసీసీల నియామకం చిచ్చు రేపింది. చాలాచోట్ల అసంతృప్తి రచ్చకెక్కినప్పటికీ? నల్లగొండ డీసీసీ ఎపిసోడ్ మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. సొంత జిల్లాలో మాట నెగ్గించుకోవాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..అధిష్టానం నిర్ణయానికి ఓకే చెప్పాలని రాజగోపాల్ రెడ్డి.. చెరో విధంగా రెస్పాండ్ అవడం చర్చకు దారితీస్తోంది.పున్నా కైలాష్ నేతకు నల్గొండ డీసీసీ పగ్గాలు అప్పగించిన వేళ మంత్రి కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య కోల్డ్ వార్ న్యూస్ హెడ్ లైన్‌గా మారింది. కైలాష్ నేతను డీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించడంపై మంత్రి వెంకట్ రెడ్డి గుర్రుగా ఉంటే..ఆయన సోదరుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్వాగతిస్తున్నారు.డీసీసీ అధ్యక్షుడిగా ఎంపికైన పున్నా కైలాష్ నేతను పార్టీ నుంచే తీసేయాలని జిల్లాకే చెందిన మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేస్తుండటం ఇప్పుడు హాట్టాపిక్గా మారింది. మంత్రి ఈ స్థాయిలో ఫైర్ కావడానికి కారణం లేకపోలేదట. నల్లగొండ డీసీసీగా తన ప్రధాన అనుచరుడు గుమ్మల మోహన్ రెడ్డికి ఇప్పించుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గట్టి ప్రయత్నాలు చేశారు. మోహన్ రెడ్డికి దక్కకపోగా.. గతంలో తనపై తీవ్రమైన విమర్శలు చేసిన పున్నా కైలాష్ నేతకు రావడంతో జీర్ణించుకోలేకపోతున్నారట. సేమ్ టైమ్ పున్నా కైలాష్ గతంలో తనను ఉద్దేశించి మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతుండటంతో కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఇంకా రగిలిపోతున్నారట. అప్పుడెప్పుడో తనపై విమర్శలు చేసిన కైలాష్ నేతపై ఇప్పుడు పోలీస్ కంప్లైంట్ ఇస్తానని..ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించాలంటూ నేరుగా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కోమటిరెడ్డి లేఖ రాయడం ఇప్పుడు జిల్లాలో కాకరేపుతోంది.కొత్త డీసీసీ నియామకంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రియాక్షన్ ఇలా ఉంటే..ఆయన సోదరుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీరు మరోలా ఉంది. డీసీసీ ప్రెసిడెంట్ గా పున్నా కైలాష్ నేత ఎంపికను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్వాగతించారు. కైలాష్ నేతను రాజగోపాల్ రెడ్డి ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని అభినందించారు. డీసీసీ అధ్యక్షుడిగా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అన్న అలా..తమ్ముడు ఇలా తీరుగా రియాక్ట్ అవడంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.అన్నదమ్ముల మధ్య ఏమైనా గ్యాప్ వచ్చిందా అనే టాక్ వినిపిస్తుంది. మంత్రి పదవి కోసం రాజగోపాల్ రెడ్డి కాస్త గట్టిగానే పట్టుబడుతున్నారు. అయితే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలంటే..వెంకట్ రెడ్డిని తప్పించాలని షరతు పెట్టిందట ఏఐసీసీ. త్వరలో జరిగే క్యాబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయని..టాక్ వినిపిస్తోంది.రాజగోపాల్ రెడ్డిని తీసుకుంటే.. నల్లగొండ కోటాలో మూడు మంత్రి పదవులు కానున్నాయి. పైగా ముగ్గురు రెడ్డి సామాజికవర్గం నేతలు అవుతారు. దాంతో వెంకట్ రెడ్డిని తప్పిస్తారనే గుసగుసలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో పార్టీ తీసుకునే నిర్ణయాలపై సానుకూలంగా రియాక్ట్ కావాలని రాజగోపాల్ భావిస్తున్నారట. ఎట్ ది సేమ్ టైమ్..నల్లగొండ జిల్లా పాలిటిక్స్లో తన ముద్ర ఉండాలని తహతహ లాడుతున్నారట వెంకట్ రెడ్డి.ఉమ్మడి జిల్లాలో 13 నియోజకవర్గాలు ఉంటే ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలు మినహా..జనరల్ పది నియోజకవర్గాల్లో బీసీలకు ఒక్కటి మాత్రమే ఇవ్వగలిగారు. ఆలేరు మినహా మిగతా జనరల్ సీట్లలో రెడ్లకే అవకాశం ఇచ్చారు. బీసీలకు ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వనందున..పార్టీ పదవుల్లో పెద్దపీట వేశారని అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో మూడు కొత్త జిల్లాలు ఉంటే రెండు జిల్లాలకు బీసీ నేతలను డీసీసీ ప్రెసిడెంట్గా నియమించారు.మిగతా వాటి సంగతి ఎలా ఉన్నా..నల్లగొండ డీసీసీ వ్యవహారం పెద్ద దుమారమే రేపుతోంది. ఈ ఎపిసోడ్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హంగామా చేస్తున్నా పార్టీ రాష్ట్ర నాయకత్వం సైలెంట్గా గమనిస్తోంది. ఇదేసమయంలో మంత్రి కోమటిరెడ్డితీరును నిరసిస్తూ పున్నా కైలాష్ నేతకు మద్దతుగా బీసీ సంఘాలు సైతం రంగంలోకి దిగడం రచ్చ రాజేస్తోంది. ఈ వ్యవహారాన్ని హస్తం పార్టీ పెద్దలు ఎలా డీల్ చేస్తారో వేచి చూడాలి.

# రాష్ట్ర స్థాయిలో విజయవాడ జీజీహెచ్ కి గుర్తింపు వచ్చే విధంగా అభివృద్ధి చేస్తాము

## డాక్టర్ వై.రాజారావు ను సన్మానించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

విజయవాడ : నవంబర్ 28,

విజయవాడ జనరల్ ఆసుపత్రి కి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు లతో కలిసి అభివృద్ధి చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ లో శుక్రవారం జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్, ఎపి డి.ఎమ్.ఈ డాక్టర్ జి.రఘునందం అతిథులుగా పాల్గొన్నారు. విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులైన డాక్టర్ యలమంచిలి హైమవతి, డాక్టర్ రాజారావు బహుకరించిన బస్సును ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు. అనంతరం బస్సు ను పరిశీలించారు. అంతకంటే ముందు బస్సు కీ ను కాలేజీ అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా వైద్య రంగంలోనే ఎంతో మంది వైద్య సేవలు అందిస్తూ, పలు సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న డాక్టర్ వై.రాజారావు ను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ లు ఘనంగా సన్మానించారు. కాలేజీ కి బస్సు బహుకరించిన డాక్టర్ యలమంచిలి హైమవతి, డాక్టర్ రాజారావు లకు ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ , ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం ప్రతి నెల ఎమ్మెల్యేలు బొండా ఉమా, గద్దె రామ్మోహన్ లతో కలిసి పరిశీలన చేయాలని ప్రణాళిక చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి రోజు మూడు నుంచి 4 వేల మంది ఓపి వున్న విజయవాడ జీజీహెచ్ కి రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఆ గుర్తింపు తీసుకువచ్చేందుకు వైద్య రంగంలో అనుభవం వున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సలహాలు, సూచనలతో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు లతో కలిసి గుంటూరు ప్రభుత్వాసుపత్రిని మించేలా విజయవాడ ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తామన్నారు. ఇక విజయవాడ జీజీహెచ్ లోని రెడియాలజీ విభాగంలో క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన 'లినాక్ పరికరం తెప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వైద్య సేవల్లో ముఖ్యమైన లినాక్ పరికరాన్ని విజయవాడ జీజీహెచ్ లో అందుబాటులోనికి తీసుకురావాల్సిన అవసరంపై కలెక్టర్ కార్యాయలంలో జీజీహెచ్ అభివృద్ధి పై జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి , ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న సత్యకుమార్ కుమార్ యాదవ్ తో చర్చించినట్లు తెలిపారు. విజయవాడ జీజీహెచ్ లో లినాక్ పరికారం అందుబాటులోనికి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా వుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించినట్లు తెలిపారు. క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉన్నత వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపినట్లు వివరించారు. అదే విధంగా మెడికల్ కాలేజీలోని పి.జి హాస్టల్ బిల్డింగ్స్, నర్సింగ్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్స్ నిర్మాణానికి అవసరమైన రూ.80 కోట్ల నిధుల కోసం కృషి చేస్తున్నట్లు, త్వరలోనే ఆ బిల్డింగ్స్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ చదివిన కాలేజీ అభివృద్ధికి తోడ్పాడు ఇవ్వటం ఎంతో గొప్ప విషయమన్నారు. భారత దేశంలో తోటి వారికి సాయం చేయటమనేది సంస్కృతి సంప్రదాయాల్లో ఒక భాగంగా వుందన్నారు. విజయవాడ జీజీహెచ్ హాస్పటల్ కి మంచి గుర్తింపు తీసుకువచ్చేందుకు, ప్రజల్లో మరింతగా విశ్వాసం కలిగించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జీజీహెచ్ అభివృద్ధి అంశాలు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జీజీహెచ్ అభివృద్ధి పై జరిగిన సమీక్షా సమావేశంలో చర్చించటం జరిగిందన్నారు. ఈ హాస్పటల్ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం వీలైనంతగా సహకారం అందిస్తుందన్నారు. హాస్పటల్ ఎంత అభివృద్ధి చెందితే విద్యార్థులకు నాలెడ్జ్ పై అంత అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ మెడికల్ కాలేజీ అల్యూమిని ప్రెసిడెంట్ డాక్టర్.ఎస్.శ్రీనివాసరావు, సెక్రటరీ డాక్టర్ అమ్మన్న, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. వై.వి.వర ప్రసాద్, ట్రేజరర్ డాక్టర్ .పి.నవీన్ చంద్ర రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి మార్కెట్ ను పరిశీలించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ నవంబర్ 28,

బోయిన్ పల్లి మార్కెట్ లో నెలకొన్న సమస్యలను స్వయంగా తెలుసుకునే ఉద్దేశంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం ఉదయం మార్కెట్ పరిశీలనకు వెళ్లి మార్కెట్ మొత్తం కలియతిరిగి రైతులు, వ్యాపారులు,హమాలీలతోమాట్లాడారు. వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు,వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తెలుసుకున్నారు.

రైతులు, హమాలీలు, కమిషన్ ఏజెంట్లు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మరియు మౌలిక వసతులైన ఉపయోగం లేని టాయిలెట్లను తొలగించి నూతనంగా నిర్మించాలని, మార్కెట్లో రహదారులు పాడై పోయినందున రహదారులను అభివృద్ధి చేయాలని, మార్కెట్ ను ప్రతిరోజు క్లీనింగ్ చేపించాలని, ఓపెన్ డ్రైనేజీని శుభ్రం చేసి దోమల బారి నుంచి కాపాడాలని కోరారు. వ్యాపారులు కూడా లైసెన్సుల విషయంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

అనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్, సెక్రటరీ ,కమిటీ సభ్యులు, కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశమై మార్కెట్ లో నెలకొన్న సమస్యలపై చర్చించి రాష్ట్రంలోనే అతి పెద్దదైన బోయిన్ పల్లి మార్కెట్ లో మెరుగైన మౌలిక వసతులను కల్పిద్దామని, మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మార్కెట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం మనకు వచ్చిందని కావున మార్కెట్ సమస్యలను అవసరమైతే రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళదామని, మార్కెట్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. మార్కెట్ పరిశీలనలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, సెక్రటరీ వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# భూనిర్వాసితులకు టీ ఆర్ పీ పార్టీ మద్దతు

జయశంకర్ భూపాలపల్లి. నవంబర్ 28,




జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని టూ ఇంక్లైన్ ఓసి ఫకీర్ గడ్డ ఆకుదారి వాడా హనుమాన్ నగర్ శాంతినగర్ భూనిర్వాసితులు చేస్తున్న ధర్నాకి తెలంగాణ రాజ్యాధికార జిల్లా అధ్యక్షులు పార్టీ రవి పటేల్, ఎస్పీకే సాగర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం తక్షణమే ఆదుకోవాలి తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున డిమాండ్ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓసి టు గేట్ వద్ద పకీరు గడ్డ ఆకుదారివాడ హనుమాన్ నగర్ భూ నిర్వాసితులు చేస్తున్న ధర్నాకి తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకతించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్, రాష్ట్ర నాయకులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్పీ కే సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాల నుండి నేటి వరకు భూ నిర్వాసితుల నిర్లక్ష్యం చూపుతోనే ఉంది కనీసం వారికి గతంలో దారి చేసినా ప్యాకేజీలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది ఇప్పటికైన ప్రభుత్వం వివరిస్తున్న తీరును మార్చుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తా ఉంది ఆకుదారి వాడా పకీరు గడ్డ లో బ్లాస్టింగ్ జరిగినప్పుడల్లా కెమికల్ స్మెల్ ద్వారా అనేకమైన ప్రజలు క్యాన్సర్ మరియు అనారోగ్య కారణాలవల్ల మరణించిన సందర్భాలు ఎన్నో ఇవేవీ పట్టించుకోకుండా సింగరేణి యాజమాన్యం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకటే కోణంలో ఆలోచిస్తూ ప్రజలను ఓట్ల కొరకు ఉపయోగించుకుంటున్నారు తప్పితే వారి మంచి చెడ్డలు చూడడం లేదు ఈ తీరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా ఖండిస్తా ఉన్నది కావున ఇప్పటికైనా ప్రభుత్వము మరియు గౌరవ జిల్లా కలెక్టర్ స్థానిక జీఎం భూపాలపల్లి గారితో తక్షణమే విచారణ జరిపించి వాస్తవాలను సేకరించి గతంలో జారీ చేయబడిన ఆర్ ఎం ఆర్ ప్యాకేజీని అమలు చేసి భూనిర్వాసితులు పడుతున్న ఇబ్బందుల పట్ల జాప్యం చేయకుండా వారికి న్యాయం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ ఉంది లేని పక్షాన ఈ పోరాటానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తి మద్దతునిస్తూ వాళ్లకు ముందు అడుగుగా ఉంటూ వాళ్లకు న్యాయం చేకూరాంతవరకు అండగా ఉంటుందని ప్రభుత్వాన్ని మరియు అధికారం హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సామల శ్రీలత. జిల్లా నాయకులు సంపత్, మామిడి శ్రీకాంత్,గంధం రాకేష్, కళ్యాణ్,శ్రీను, జస్వంత్, శ్రీధర్, చంద్రశేఖర్, అశోక్, రాంబాబు,శ్రీకాంత్, వివేక్, వడ్డే శ్రీను, తదితరులు జిల్లా నాయకులు మండల పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎర్రచందనం స్మగ్గరుకు ఐదేళ్ల జైలు శిక్ష రూ.6లక్షల జరిమానా

తిరుపతి నవంబర్ 28,



ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి శ్రీ నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 22/2019 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ బీట్, చామల రేంజ్ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, విల్లిపురం జిల్లా కు చెందిన ముట్టియన్ ఆండీ , కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ హెచ్చరించారు. గారు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# సినిమా

## ఓటీటీలో పాంచ్ మినార్

రాజ్ తరుణ్‌హీరోగా, రాశీ సింగ్ హీరోయిన్ గా నటించిన సినిమా పాంచ్ మినార్. ఈ నెల 21న థియేటర్లలోల విడుదలైన ఈ సినిమా అప్పుడే ఓటీటీలోకి వచ్చేసింది. బ్రహ్మాజీ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. క్రైమ్, కామెడీ థ్రిల్లర్ వారం రోజుల్లోనే ఓటీటీలోకి వచ్చి ప్రేక్షకులకు షాకిచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఇప్పుడు స్ట్రీమింగ్ అవుతోంది. కిట్టు (రాజ్ తరుణ్) నిరుద్యోగి. అతడి గర్ల్ ఫ్రెండ్ (రాశీ సింగ్) .. ఎలా అయినా కిట్టు ఉద్యోగంలో చేరితే ఇంట్లో ఒప్పించి పెళ్లి చేసుకోవాలని ఎదురు చూస్తుంటుంది. అతడికి ఉద్యోగం రావాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో ఉండే కిట్టు ఒక స్కామ్‌లో మోసపోతాడు. ఆ తర్వాత తిరిగిన మలుపులే చిత్ర కథ.



# జంట షికారు

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తాజా చిత్రం ఆంధ్రా కింగ్ తాలూకా నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా రిలీజైన మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ సొంతం చేసుకుని ఆయన కెరీర్‌లో మరో సక్సెస్ ప్రాజెక్ట్‌గా నిలువనుందనే టాక్ వినిపిస్తోంది. మాస్ యాక్షన్, ఎమోషనల్ సీన్స్, హీరో స్టైలిష్ స్క్రీన్ ప్రెజెన్స్, రామ్, భాగ్యశ్రీ కెమిస్ట్రీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే సినిమా రిలీజ్ ముందే రామ్, భాగ్యశ్రీ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెండ్లి చేసుకోబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. ఈ మూవీలోని నువ్వుంటే చాలు పాటను రామ్ స్వయంగా రాయగా.. భాగ్యశ్రీ కోసమే రాశాడనే ప్రచారం కూడా జరిగింది. తాము ప్రేమలో ఉన్నామన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని హీరో వివరణ ఇచ్చాడు. కానీ సోషల్ మీడియాలో చర్చ మాత్రం ఆగలేదు. ఓ వైపు మూవీ థియేటర్లలో సందడి చేస్తుంటే ఈ జంట యూఎస్ ట్రిప్ వేసింది. అక్కడే ఇద్దరు ఒకే కారులో ప్రయాణిస్తున్న వీడియోను భాగ్యశ్రీ షేర్ చేయగా మళ్లీ గాసిప్ జోరందుకుంది.





## జ్ఞాపకాలు సజీవం

26/11 దాడుల్లో వీర మరణం పొందిన మేజర్ సందీప్ ఉన్ని కృష్ణన్ జీవితం ఆధారంగా హీరో అడివి శేష్ మేజర్ మూవీ చేసిన సంగతి తెలిసిందే. ఆ సినిమా చేసినప్పుడు ఆయన మేజర్ తల్లి దండ్రులకు ఎప్పటికీ వారి కుమారుడిలా ఉంటానని మాటిచ్చాడు. అప్పటి నుంచి ప్రతి ఏటా నవంబర్ 26న ఉన్ని కృష్ణన్ కుటుంబాన్ని కలుస్తున్నాడు. ఈ సినిమా వచ్చి ఇప్పటికి మూడేళ్లు గడిచింది. దీంతో ఈ ఏడాది కూడా ఆయన మేజర్ పేరెంట్స్‌ను కలిశాడు. ముంబైలోని స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించాడు. 'మేజర్ జ్ఞాపకాలను ఎప్పటికీ మరిచిపోనని మా అమ్మ, అంకుల్‌కు ప్రమాణం చేశా. వీరితో నేనుంటాను అంటే ఆయన జ్ఞాపకాలు సజీవంగా ఉన్నట్లే. మన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను ఎప్పటికీ మరచిపోకూడదు' అని హీరో పేర్కొన్నాడు. తాజాగా ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఎప్పటికీ అడివిశేష్ ఇలాగే ఉండాలని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఆయన ప్రస్తుతం డెకాయిట్ మూవీలో నటిస్తున్నాడు.

## అందుకే ఆఫర్లు తిరస్కరిస్తున్నా..

### సౌత్ ఇండస్ట్రీపై సునీల్ శెట్టి వ్యాఖ్యలు



బాలీవుడ్ నటులను దక్షిణాది ఫిల్మ్ మేకర్స్ విలన్ పాత్రలకే పరిమితం చేస్తున్నారని సునీల్ శెట్టి పేర్కొన్నారు. అలా చేయడం ఇష్టం లేదని, అందుకే సౌత్ ఇండస్ట్రీ నుంచి ఆఫర్లు వస్తే తిరస్కరిస్తున్నానని తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ''హిందీ నటులను శక్తిమంతమైన విలన్లుగా చూపిస్తూ అక్కడ హీరోలను హైలైట్ చేయాలని ఫిల్మ్‌మేకర్స్ భావిస్తుంటారు. స్క్రీన్ ప్రెజెన్స్ బాగుంటుందని, అది ప్రేక్షకులకు నచ్చుతుందని వారు అనుకుంటుంటారు. కానీ, అది నాకు ఇష్టం ఉండదు. రజనీకాంత్‌తో కలిసి నటించాలనే డ్రీమ్ కారణంగానే 'దర్బార్'ను అంగీకరించారు. ప్రాంతీయ సినిమాలను సపోర్ట్ చేయాలనే ఉద్దేశంతోనే తుళు మూవీ 'జై'లో నటించా'' అని వివరించారు.

## 100 సినిమాల హీరో వద్ద..


### రూ.3 కోట్లు ఉండవా?



హైదరాబాద్: తెలుగు ప్రేక్షకుల ఆదరణ మరిచిపోలేదని, వారి అభిమానమే తనను కింగ్‌లా ఫీలయ్యేలా చేసిందని కన్నడ నటుడు ఉపేంద్ర అన్నారు. తాను కీలక పాత్ర పోషించిన 'ఆంధ్ర కింగ్ తాలూకా' సక్సెస్ మీట్‌లో మాట్లాడారు. ''నిన్నో, మొన్నో ఈ సినిమా కథా చర్చలు జరిగినట్టు అనిపిస్తోంది. ఈ స్క్రిప్టు విన్నప్పుడే థ్రిల్ అయ్యా. 'మీరు ఆంధ్ర కింగ్‌గా కనిపిస్తారు?' అని మేకర్స్ చెప్పగానే కాస్త టెన్షన్ పడ్డా. కానీ, తర్వాత అది మాయమైంది. నేనెప్పుడు ఇక్కడికి (తెలుగు రాష్ట్రాలు) వచ్చినా ఓ కింగ్‌లా ఫీలవుతా. మీరు నాపై చూపే ప్రేమ, అభిమానమే అందుకు కారణం. 25 ఏళ్ల నుంచి అదే అనుభూతి పొందుతున్నా'' అని పేర్కొన్నారు. ఓ అభిమాని బయోపిక్‌గా దర్శకుడు పి. మహేశ్‌బాబు తెరకెక్కించిన ఈ సినిమాలో రామ్ పోతినేని హీరోగా నటించిన సంగతి తెలిసిందే. ఉపేంద్రకు వీరాభిమానిగా రామ్ వినోదం పంచుతూనే ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేశారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. సినిమా గురువారం విడుదల కాగా.. తాజాగా సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఉపేంద్రతోపాటు దర్శకుడు మహేశ్, సంగీత ద్వయం వివేక్ మెర్విన్, నిర్మాత రవిశంకర్ పాల్గొన్నారు.

## 'పెళ్లికి ఎక్స్‌పైరీ డేట్'..

### తన వ్యాఖ్యలపై స్పందించిన కాజోల్



బాలీవుడ్ నటి కాజోల్ ఇటీవల 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' షోలో చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. 'పెళ్లికి ఎక్స్‌పైరీ డేట్ ఉంటే ఎక్కువ కాలం బాధ పడాల్సిన అవసరం ఉండదు' అని కాజోల్ సరదాగా అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఆమె విమర్శలు ఎదుర్కొన్నారు. తాజాగా వీటిపై స్పందించారు. తాజా ఎపిసోడ్‌లో ఈ విషయం చర్చకి వచ్చింది. అప్పుడు కాజోల్ స్పందిస్తూ.. 'మనం రెండో విభాగంలోకి వెళ్దాం. మనల్ని ఇబ్బందుల్లోకి నెట్టిన విభాగమది. దయచేసి సరదా సంభాషణల్లో భాగంగా చేసే వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోకండి' అని కామెంట్ చేశారు. దీనికి ట్వింకిల్ రియాక్ట్ అయ్యారు. 'ఈ కార్యక్రమంలో మాట్లాడే వాటిని సీరియస్‌గా తీసుకోవద్దు అని మనం మొదటి ఎపిసోడ్ నుంచే డిస్‌క్లైమర్ ఇస్తూనే ఉన్నాం. మళ్లీ చెబుతున్నాం.. మేం చెప్పే సలహాలు పాటించకండి'' అని అన్నారు. బాలీవుడ్ తారలు కాజోల్, ట్వింకిల్ ఖన్నా వ్యాఖ్యాతలుగా సిద్ధమైన సెలబ్రిటీ టాక్ షో 'టూ మచ్'. ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

## మరో వంద జన్మలైనా.. అలాగే పుట్టాలని కోరుకుంటా

### : రజనీకాంత్

ప్రముఖ నటుడు రజనీకాంత్‌కు మరో గౌరవం దక్కింది. నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న ఆయన్ను 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' (ఇఫి) ముగింపు వేడుకలో సత్కరించారు. కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్ , గోవా సీఎం ప్రమోద్ సావంత్ శాలువాతో రజనీకాంత్‌ను సత్కరించి, జ్ఞాపిక అందించారు. అనంతరం రజనీకాంత్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. "నటుడిగా 50 ఏళ్ల నా ప్రయాణాన్ని తలచుకుంటే.. పదేళ్లో, పదిహేనేళ్లో గడిచినట్లుగా అనిపిస్తోంది. ఒకవేళ మరో 100 జన్మలైనా.. రజనీకాంత్‌లాగే పుట్టాలనుకుంటున్నా" అని పేర్కొన్నారు. గోవా వేదికగా జరిగిన 'ఇఫి' వేడుకకు కుటుంబంతో కలిసి రజనీకాంత్ హాజరయ్యారు. ఈ ఫ్యామిలీ ఫొటో నెట్టింట అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. తొమ్మిది రోజుల పాటు జరిగిన ఈ వేడుకలో 13 వరల్డ్ ప్రీమియర్స్, 5 ఇంటర్నేషనల్ ప్రీమియర్స్, 44 ఏషియన్ ప్రీమియర్స్ ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ పరిచయ దర్శకుడు కేటగిరీలో బాలీవుడ్ డైరెక్టర్ కరణ్ సింగ్ త్యాగి (కేసరి ఛాప్టర్ 2)కి అవార్డు దక్కింది. ఈ నెల 20న ప్రారంభమైన 56వ 'ఇఫి' ఈవెంట్‌లో నందమూరి బాలకృష్ణను సత్కరించిన సంగతి తెలిసిందే. బాలయ్య కూడా నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.



# చైతన్యపురి భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్నారు..

**ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్య పురి డివిజన్ పరిధిలోని పాత గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ మైదాన ప్రాంతంలో నిర్మిస్తున్న టీమ్స్ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగు పరచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశాడు.. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబును కలిసిన సందర్భంలో ఈ విషయాలు వెల్లడించారు.. అయితే భారాస ప్రభుత్వం ఉన్నప్పుడు పోలీస్ స్టేషన్, పార్కు, వాటర్ ట్యాంక్ తదితరాల కోసం టీమ్స్ కు సంబంధించిన భూమిలో రెండు ఎకరాలు కేటాయించినట్లు సుధీర్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబుకు వివరించడం జరిగింది.దీనిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది..**

- **ఆవేదన వ్యక్తం చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..**
- **రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమైన సుధీర్ రెడ్డి..**
- **టీమ్స్ కి సంబంధించిన స్థలంలో రెండు ఎకరాలు పోలీస్ స్టేషన్, వాటర్ ట్యాంక్, తదితరాలకు కేటాయింపు..**
- **28 అంతస్థుల ఆసుపత్రి భవనాన్ని 14 అంతస్థులుగా మార్పు...**
- **గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు ఎకరాలు కేటాయించిన వైనం..**
- **కేటాయించిన ఆ స్థలాన్ని రద్దు చేసిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం..**
- **ఈ వ్యవహారంపై కలుగ చేసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..**





హైదరాబాద్, నవంబర్ 28 (భారత శక్తి): గత ప్రభుత్వం గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ స్థలంలో టిమ్స్ ఆసుపత్రికి సంబంధించిన భూమిలో రెండు ఎకరాల భూమిని పార్కు, పోలీస్ స్టేషన్ ఇతరాల కోసం కేటాయించింది.. వేసిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు సాగించాలనుకుంటున్న క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది.. ఇక ఈ వ్యవహారం అటకెక్కడం జరిగింది. అయితే మొన్నటి జూబ్లిహిల్స్ ఎన్నికల సమయంలో ఈ కేటాయించిన రెండెకరాల స్థలాన్ని క్యాన్సిల్ చేశారు.. దీనితో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు..భూ కేటాయింపు విషయాన్ని సీరియస్ గా తీసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసి జరుగుతున్న వ్యవహారాన్ని క్లుప్తంగా విషయంగా వివరించడం జరిగింది.. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే స్థానికులు ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.. ఇప్పుడు ఈ నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో గడ్డిఅన్నారం, చైతన్యపురి ప్రాంతంలో పోలీస్ స్టేషన్, పార్క్, వాటర్ ట్యాంక్ పలు కట్టడాలు ప్రజల అవసరాల కోసం నిర్మించే అవకాశం ఉండదని తెలిపారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకొని వెళ్లాలని, లేదంటే స్థానికులతో కలిసి ఆందోళన చెయ్యాల్సిన పరిస్థితి వస్తుందని సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.



**ఎల్బీనగర్ లోని తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న జేఎన్టీయూ బీటెక్ విద్యార్థిని దివ్య. కూకట్ పల్లి జేఎన్టీయూలో ధర్నాకు దిగిన ఏబీవీపీ విద్యార్థి సంఘాలు. జేఎన్టియు ఫ్యాకల్టీ హాజరు శాతం సరిపడా ఇవ్వలేదని దివ్య మనస్థాపం చెందిందని, అందుకే ఆత్మహత్య చేసుకుందని విద్యార్థి సంఘాలు ఆరోపణ చేస్తున్నాయి.**

**ఎల్బీనగర్, నవంబర్ 28 (భారత శక్తి):**



## ఇంద్రమ్మ క్యాంటీన్ల ప్రారంభోత్సవం

# హైదరాబాద్ ప్రజలకు తక్కువ ధరకే మంచి భోజనం



హైదరాబాద్, నవంబర్ 28: భారత శక్తి : గ్రేటర్ హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల సంక్షేమం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యం అని జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సందర్భంగా బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్, కవాడిగూడ్లలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 'ఇందిరమ్మ క్యాంటీన్‌ల' ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి ఈ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ప్రారంభ అనంతరం అధికారులు, ప్రజలు కలిసి స్వల్ప ధరకు(రూ.5కి) నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం సేవలను స్వాధీనం చేసుకుని వారి సంక్షేమ పరిస్థితులు తెలుసుకున్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు, "సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సారథ్యంలో జీహెచ్ఎంసీ కలిసి 'ఆకలి బాధలు లేని హైదరాబాద్' లక్ష్యంతో ఉక్కు మహిళలందుకు అందుబాటులో ఉండే ఇందిరమ్మ క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు." ఇందిరమ్మ క్యాంటీన్ ద్వారా ఉదయం 7 నుంచి 9:30 వరకు, మధ్యాహ్నం 12 నుంచి 2 మధ్య భోజన సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ప్రతీ భోజనం రూ.5 చొప్పున నింపు సబ్సిడీతో అందజేస్తూ, జీహెచ్ఎంసీ ఒక్కో బ్రేక్ ఫాస్ట్‌కు రూ.14, భోజనానికి రూ.24.83 వరకు వెచ్చిస్తోంది. వాస్తవ ఖర్చు దాని కన్నా ఎక్కువగానే ఉన్నా, లబ్ధిదారులు తక్కువ ధరకు ఆరోగ్యకరమైన ఆహారం పొందగలుగుతున్నారు. ఇది పేదలు, కూలీలు, ఆటో డ్రైవర్లు, పొద్దు పని చేసేవారికి ఉత్తమ ఉపశమనం కావడం ఆయన తెలిపారు.మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ మాట్లాడుతూ, పేదలు, అల్పదాయ వర్గాలకు ఈ క్యాంటీన్‌లు ఎంతో ఉపకరించాలని, ప్రజల ఇష్టప్రజాస్పందన తప్పనిసరిగా వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ క్యాంటీన్‌ల నిర్వహణ బాధ్యతలు చూస్తోందని, స్థానిక ఆరోగ్య, గమన, తప్పనిసరి సేవల శాఖ అధికారులు కూడా పాల్గొన్నట్టు సమాచారం.ఇందిరమ్మ క్యాంటీన్‌లతో ప్రజలకు నెలకు సుమారు రూ.3 వేల ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది. వచ్చే రోజుల్లో నగరంలోని ఇతర ప్రాంతాలలో మళ్ళీ ఈ క్యాంటీన్‌లు ఏర్పాటు చేయనున్నారు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ విధంగా హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాలతో పాటు ఆకలి బాధల్ని తగ్గించే సామాజిక సంక్షేమ కార్యక్రమాలు జీహెచ్ఎంసీ ముందున్నదని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు స్పష్టమైంది.



## ఆదివాసీ ఆచారాలతో

# మేడారం ఆలయ నిర్మాణం

మేడారం, నవంబర్ 28 (భారత శక్తి) : ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ, గిరిజన జాతర మేడారం అని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్ తదితర అధికారులతో కలిసి ఆలయ సంబంధిత నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఆలయ నిర్మాణ పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదివాసీ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. రోడ్డు నిర్మాణ పనులు, డివైడర్లు, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి కావడానికి 24 గంటలు నిరంతరం పని చేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రధానంగా గుడి ప్రాంగణంలో చేస్తున్న అభివృద్ధి పనులను, జంపన్న వాగు, స్తూపం నుండి బస్టాండ్ వరకు జరిగే రోడ్ల విస్తరణను ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో పరిశీలించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఆర్ అండ్ బీ ఈ ఎన్సీ మోహన్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, రాష్ట్ర నాయకులు మనోజ్ కుమార్, మండల మాజీ అద్యక్షులు జాలపు అనంత రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాపై నిందలు ఎవరి లాభం కోసం?

# కవిత వ్యాఖ్యలపై స్పందించిన బీఆర్ఎస్ మాజీ మంత్రి



కామారెడ్డి, నవంబర్ 28 (భారత శక్తి) : కామారెడ్డిలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడిన మాటలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో కాళేశ్వరం నీళ్లు రాలేదు అని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మాటలు అవాస్తవం అని శుక్రవారం ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. BRS ప్రభుత్వ హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను నిజామాబాద్ జిల్లాలోని SRSP ప్రాజెక్ట్ లోకి, కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి తీసుకువచ్చి నింపామన్నారు. నిజామాబాద్ జిల్లాలోని SRSP ప్రాజెక్టు లోకిపై నుంచి నీరు రాకపోతే కాళేశ్వరం నీళ్లను కింది నుంచి తీసుకువచ్చి ఎస్సారెస్పీ నింపే కార్యక్రమం SRSP పునరుజ్జీవం ప్రాజెక్టు దాదాపు 1900 కోట్లతో BRS ప్రభుత్వం హాయంలోనే పూర్తి చేసి ఎస్సారెస్పీ లోకి కింద నుండి రివర్స్ పంపింగ్ చేసి వరద కాలువ ద్వారా నీళ్లు తెచ్చామని అన్నారు. ఈ దృశ్యం జిల్లా ప్రజలు చూశారు. తర్వాత వర్షాలు బాగా పడటం వల్ల మళ్ళీ ఆ అవసరం రాలేదన్నారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి మంజీరా నుంచి నీళ్లు రాకపోతే కాళేశ్వరం నీళ్లను కేసీఆర్ కట్టిన కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాం సాగర్ ప్రాజెక్ట్ లోకి తీసుకొచ్చారని తెలిపారు. ప్యాకేజీ 21 పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే 70 శాతం పూర్తయిందన్నారు. ప్యాకేజీ 21 లో బినోల దగ్గర హెడ్ వర్క్స్, సొరంగ మార్గం, సారంగాపూర్ పంప్ హౌస్, మెంట్రాజ్ పల్లి పంప్ హౌస్ పూర్తయి.. 21A లో మెయిన్ పైప్ లైన్ కూడా పూర్తయి కప్పల వాగు, పెద్దవాగులో కాళేశ్వరం నీళ్లు పోయించామని అన్నారు. అది అక్కడి రైతులందరు కండ్లార చూశారని వివరించారు. మొన్న సీజన్ లో నీళ్లు కావాలని భీంగల్ రైతులు అడిగితే ఈ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. 21 B లో సొరంగ మార్గం, మంచిప్ప పంప్ హౌస్, 70% మెయిన్ పైప్ లైన్ పనులు BRS హయాంలోనే పూర్తి అయిందని తెలిపారు. వాస్తవాలు ఇలా ఉంటే ఎమ్మెల్సీ కవిత మిగిలి ఉన్న కొన్ని పనులు పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నిలదీయాల్సింది పోయి గత BRS ప్రభుత్వాన్ని విమర్శించడం ఎంతవరకు సబబు, మాపై నిందలు వేయడం ఎవరి లాభం కోసం చేస్తున్నారో కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలి.. అని హితువు పలికారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో

# ఈవీఎం తనిఖీలపై ఎన్నికల అధికారి కీలక ప్రకటన




హైదరాబాద్, నవంబర్ 28 (భారత శక్తి) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికలో వినియోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు), తనిఖీ కోసం ఒక్క దరఖాస్తు కూడా రాలేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఫలితాలు ప్రకటించిన తర్వాత 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు వారం రోజుల నిర్ణీత గడువులో జిల్లా ఎన్నికల అధికారి రిటర్నింగ్ అధికారికి ఎలాంటి దరఖాస్తులు రాలేదని శుక్రవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం, అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి తర్వాత రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు కోరిన పక్షంలో, మొత్తం ఈవీఎంలలో 5 శాతం వరకు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ వివీపాట్‌లను తయారీ సంస్థల ఇంజినీర్ల బృందం ద్వారా తనిఖీ చేసి ధృవీకరించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఇందుకోసం ఫలితాల తేదీ నుంచి ఏడు రోజుల లోపు వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఎన్నికల నిర్వహణ మొత్తం భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, విధి నియమాలు, భద్రతా ప్రమాణాలతో పారదర్శకంగా జరిగిందని పేర్కొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోదీ



గోవా, నవంబర్ 28 (భారత శక్తి) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం దక్షిణ గోవాలో పర్యటించి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పార్తగాలిలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ జీవోత్తమ్ మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఈ భారీ కంచు విగ్రహాన్ని ఆయన జాతికి అంకితం చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం ప్రధాని మఠంలోని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగింది. గుజరాత్‌లోని 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' (ఐక్యతా విగ్రహం) రూపశిల్పి రామ్ సుతార్ ఈ శ్రీరాముడి విగ్రహాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన గోకర్ణ జీవోత్తమ్ మఠం భారతదేశంలోని పురాతన మఠాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక సేవలో ఈ మఠం పాత్ర ఎనలేనిది. ముఖ్యంగా సారస్వత బ్రాహ్మణ సమాజంలో ఈ మఠానికి విశిష్ట స్థానం ఉంది. మఠం స్థాపించి 550 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 27 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 370 ఏళ్ల క్రితం గోవాలోని కనకోనా ప్రాంతంలోని పార్తగాలి గ్రామంలో ఈ మఠ ప్రాంగణాన్ని నిర్మించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ 7,000 నుంచి 10,000 మంది భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. గోవా పర్యటనకు ముందు, ప్రధాని మోదీ కర్ణాటకలోని ఉడిపిలో పర్యటించారు. ఉడిపి శ్రీకృష్ణ మఠంలో నిర్వహించిన 'లక్ష కంఠ గీతా పారాయణం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లక్ష మంది విద్యార్థులు, పండితులు, సన్యాసులు, సాధారణ పౌరులతో కలిసి భగవద్గీత శ్లోకాలను పఠించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ గర్భగుడి ఎదుట నిర్మించిన సువర్ణ తీర్థ మంటపాన్ని ప్రారంభించారు. అలాగే, కనకదాసు శ్రీకృష్ణుడిని దర్శించుకున్న పవిత్ర కిటికీ 'కనకన కిండి'కి బంగారు కవచాన్ని (కనక కవచం) సమర్పించారు.

## సర్పంచ్ ఎన్నికల్లో నోటా గుర్తు

తెలంగాణ, నవంబర్ 28 (భారత శక్తి) : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ ను ప్రకటించింది. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల గుర్తులను విడుదల చేసింది. బ్యాలెట్ చివరి గుర్తు నోటా ఉండాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడత జరిగే గ్రామ పంచాయతీల్లో వార్డు, సర్పంచ్ ఎన్నికల కోసం నోటిఫికేషన్ జారీ అయింది. అభ్యర్థుల నుంచి నామినేషన్‌లను స్వీకరిస్తున్నారు. గ్రామాల్లో ప్రధాన పార్టీలు తమ పార్టీల తరఫున అభ్యర్థులను నిలబెడుతున్నాయి. పెద్ద ఎత్తున స్వతంత్రులు బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీల గుర్తుల మీద జరగవు. కాబట్టి ఎన్నికల సంఘం కొన్ని గుర్తులను (ఫ్రీ సింబల్స్) విడుదల చేస్తుంది. ఆయా పార్టీలు తమ తమ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ అది అనధికారికమే. ఏ పార్టీ గుర్తు ఉండదు. ఆయా పార్టీలు తమ తమ అభ్యర్థులను ఎంచుకుని తమ 'పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి'గా ప్రచారం చేసుకుంటారు. ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికలకు 30, వార్డు సభ్యుల కోసం 20 గుర్తులను కేటాయించింది. రాష్ట్రంలో గుర్తింపు లేని, రిజిస్టర్ అయిన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల సంఘం విడుదల చేసే ఫ్రీ సింబల్స్‌ను ఎంచుకోవచ్చు.

## హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్ అభివృద్ధి

హైదరాబాద్, నవంబర్ 28 (భారత శక్తి) : హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. హైటెక్ సిటీతో పోటీ పడే విధంగా ఇక్కడి స్టేషన్‌ల నిర్మాణాలు ఉంటాయని ఆయన అన్నారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. 2026 ఫిబ్రవరి లోపు తొలి విడత పూర్తవుతుందని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లను నగరంలో ఆపుతామని తెలిపారు.

### గ్రామ పంచాయతీ ఎన్నికలు..
## రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారు

హైదరాబాద్, నవంబర్ 28 (భారత శక్తి) : తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఆయన ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ఆయన పర్యటన కొనసాగనుంది. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్, డిసెంబర్ 2న ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, డిసెంబర్ 4న ఆదిలాబాద్, డిసెంబర్ 5న నర్సంపేట, డిసెంబర్ 6న నల్గొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతాల్లో ఆయన పర్యటన సాగుతుంది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. మూడు దఫాలుగా ఎన్నికలు జరగనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. మొదటి దశ నామినేషన్లు నవంబర్ 27న ప్రారంభం కాగా పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన జరగనుంది. రెండవ దశ నామినేషన్లు నవంబర్ 30న, మూడవ దశ నామినేషన్లు డిసెంబర్ 3న ప్రారంభం కానుండగా, రెండో దశ పోలింగ్ డిసెంబర్ 14న, మూడో దశ పోలింగ్ 17న జరగనుంది.

### హైదరాబాద్‌లో మరోసారి రికార్డు ధర...
## కోకాపేటలో ఎకరం రూ.150 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 28 (భారత శక్తి) : హైదరాబాద్ నగర శివారులోని కోకాపేటలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. తాజాగా జరిగిన వేలంలో ఎకరం భూమి ఏకంగా రూ.150 కోట్లకు పైగా పలికింది. గండిపేట మండలం పరిధిలోని కోకాపేటలో ఇటీవల భూముల ధరలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో కోకాపేట నియోపొలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈవేలంలో ఎకరం భూమి ధర రూ.151.25 కోట్లకు చేరింది. నియోపొలిస్‌లోని ప్లాట్ నెంబర్ 15, 16లలోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా రూ.1,353 కోట్ల ఆదాయం లభించింది. గతంలో ప్లాట్ నెంబర్ 17, 18లను వేలం వేయగా ఎకరం రూ.137.25 కోట్లు పలికింది. అంతకుముందు టీజీఐఐసీ భూముల్లో ఎకరా ధర రూ.177 కోట్లుగా నమోదైన విషయం విదితమే. నియోపొలిస్‌లో 2023లో ఎకరా భూమి సగటున రూ.73 కోట్లు పలికింది. ఇప్పుడు ఆ ధర దాదాపు రెండింతలు పెరిగింది

## నేటితో మెట్రోకు 8 ఏళ్లు.. 80 కోట్ల మంది ప్రయాణం

హైదరాబాద్, నవంబర్ 28 (భారత శక్తి) : నగరవాసులకు వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు ఏడేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని నేటితో ఎనిమిదో సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతూ, లక్షలాది మందిని గమ్యస్థానాలకు చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్న మెట్రో, ఇప్పుడు రెండో దశ విస్తరణకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరంలో 69.2 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లలో మెట్రో సేవలు అందిస్తోంది. నిత్యం సుమారు 4.80 లక్షల మంది ప్రయాణిస్తుండగా, వీరిలో 51.5 శాతం మంది ఉద్యోగులే ఉన్నట్లు ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో తేలింది. త్వరగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు 30.3 శాతం మంది, విద్యార్థులు 6.1 శాతం మంది మెట్రోను ఆశ్రయిస్తున్నారు. 2017 నవంబర్ 29న ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 80.21 కోట్ల మంది మెట్రోలో ప్రయాణించినట్లు అంచనా. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. 2012లో పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో రూ.14,132 కోట్ల వ్యయంతో మెట్రో ప్రాజెక్టును ప్రారంభించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండో దశ విస్తరణపై దృష్టి సారించింది. మొత్తం ఎనిమిది కారిడార్లలో 163 కిలోమీటర్ల మేర కొత్త లైన్లను రూ.43,848 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలని ప్రతిపాదించింది. ఇందుకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డీపీఆర్) కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. 2026 మార్చి నాటికి వీటికి అనుమతులు లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రెండో దశ పూర్తయితే మహానగర రవాణా వ్యవస్థలో మెట్రో మరింత కీలకం కానుంది.

## థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు... 145 మంది మృతి

థాయ్ లాండ్, నవంబర్ 28 : దక్షిణ థాయ్‌లాండ్‌లో సంభవించిన తీవ్ర వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో మరణించిన వారి సంఖ్య 145కి చేరినట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. అసోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం, కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా 12 దక్షిణ ప్రావిన్సుల్లోని 12 లక్షల కుటుంబాలకు చెందిన సుమారు 36 లక్షల మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు నెమ్మదిగా తగ్గుముఖం పడుతుండటంతో సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు విపత్తు నివారణ శాఖ తెలిపింది. ప్రభుత్వ అధికార ప్రతినిధి సిరిపాంగ్ అంగ్‌కాసాకుల్కియాట్ మాట్లాడుతూ... ఎనిమిది ప్రావిన్సుల్లో 145 మంది మరణించగా, ఒక్క సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లోనే 110 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా, ఆ ప్రాంతంలోని అతిపెద్ద నగరమైన హ్యాట్ యాయ్‌లో వరద తగ్గాక, శిథిలాల కింద చిక్కుకున్న మరిన్ని మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీస్తున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ సోంగ్‌ఖ్లాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది మునుపెన్నడూ చూడని విపత్తు అని ఆయన అభివర్ణించారు. స్థానిక ఆసుపత్రులపై భారం తగ్గించడానికి హ్యాట్ యాయ్ హాస్పిటల్ కోసం ప్రత్యేకంగా ఎనిమిది ఫీల్డ్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్యం అవసరమైన 20 మంది రోగులను గురువారం హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హ్యాట్ యాయ్ జిల్లాలో ఏర్పాటు చేసిన 16 పునరావాస కేంద్రాలకు 16,000 మందికి పైగా ప్రజలను తరలించినట్లు అధికారులు తెలిపారు. గతవారం కేవలం మూడు రోజుల్లోనే హ్యాట్ యాయ్, దాని పరిసర ప్రాంతాల్లో 630 మిల్లీమీటర్ల (25 అంగుళాలు) రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. వరదల కారణంగా రోడ్లు కొట్టుకుపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకూలడం, వాహనాలు ఒకదానిపై ఒకటి పేరుకుపోవడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించాయి. ఒకప్పుడు మార్కెట్లు, స్ట్రీట్ ఫుడ్‌తో పర్యాటకులను ఆకర్షించే హ్యాట్ యాయ్ నగరం ఇప్పుడు పూర్తిగా బురదమయంగా మారింది. ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో పేరుకుపోయిన బురదను, శిథిలాలను తొలగించేందుకు స్థానికులు శ్రమిస్తున్నారు.

## అమరావతి రెండో దశకు శ్రీకారం
### కొత్తగా 20 వేల ఎకరాల సమీకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్


అమరావతి, నవంబర్ 28 (భారత శక్తి) : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రెండో దశ భూ సమీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇస్తూ మంత్రివర్గం తీర్మానించింది. ప్రభుత్వ భూమితో కలిపి మొత్తంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించాలన్నా, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్ సిటీ, రైల్వే స్టేషన్ వంటి భారీ మౌలిక సదుపాయాలు నిర్మించాలన్నా భూమి అత్యవసరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారమే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, కేబినెట్ సమావేశంలో రెండో దశ భూ సమీకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో భూసేకరణ చేపట్టబోయే గ్రామాలను కూడా పరిశీలించినట్లు సమాచారం. హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, ఎండ్రాయి, కర్లపూడి, వడ్డమాను, పెదమద్దూరు, పెదపరిమి గ్రామాలను అధికారులు ప్రతిపాదించారు. ఆయా గ్రామాల్లో భూ లభ్యత, రికార్డులు, యాజమాన్య వివరాలపై అధికారులు సమర్పించిన నివేదికలను కేబినెట్ పరిశీలించింది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 16,666 ఎకరాలతో పాటు ప్రభుత్వ, అసైన్డ్ భూములను కలిపి మొత్తం 20,494 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే మొదటి విడతలో రైతుల నుంచి సుమారు 34,000 ఎకరాలను ప్రభుత్వం సమీకరించింది. తాజాగా రెండో విడతలో మరో 20,000 ఎకరాలు సేకరించనున్నారు. వీటికి అదనంగా, సుమారు 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా సీఆర్డీఏకు అప్పగించనున్నారు. దీంతో రాజధాని నిర్మాణం కోసం మొత్తం దాదాపు 70,000 ఎకరాల భూమి అందుబాటులోకి రానుంది.

*** రైతులు సహకరించాలి: సీఎం చంద్రబాబు**

ఈ నేపథ్యంలోనే గురువారం సచివాలయంలో రాజధాని రైతులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో, రాజధాని అభివృద్ధికి రైతులు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. రైతుల సహకారం లేకపోతే అమరావతి కేవలం ఒక మున్సిపాలిటీగా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్గత విభేదాలు, అనవసరమైన జేఏసీలతో సమస్యలు సృష్టించవద్దని, ప్రతి చిన్న విషయానికీ సోషల్ మీడియాలో చర్చ చేయొద్దని సున్నితంగా హెచ్చరించారు. రైతులంతా కలిసికట్టుగా ఒకే 'అమరావతి అభివృద్ధి కమిటీ'గా ఏర్పడి రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కేబినెట్ నిర్ణయంతో రెండో విడత ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది.

### జీహెచ్ఎంసీలో
## విలీనం చేస్తే అభివృద్ధి ఎలా సాధ్యం?

హైదరాబాద్, నవంబర్ 28 (భారత శక్తి) : జీహెచ్ఎంసీ పరిధిని పెంచేందుకు, గ్రేటర్ బయట ఔటర్ రింగ్ రోడ్డుకు లోపల ఉన్న 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను జోడించి జీహెచ్ఎంసీలో విలీనం చేసి మహా నగరంగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి బీజేపీ వ్యతిరేకమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు చెప్పారు. శుక్రవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం డీసెంట్రలైజేషన్ అవసరం కానీ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ సెంట్రలైజేషన్ నిర్ణయం ప్రజలకు నష్టం చేస్తుందన్నారు. జీహెచ్ఎంసీలో విలీనం



చేసినట్లయితే 2 కోట్లకు పైగా జనాభా గ్రేటర్ పరిధిలోకి వస్తుందని.. ఇంత పెద్ద జనాభా నిర్వహణకు అవసరమైన సదుపాయాలు లేవని.. పైగా ప్రజలపై పన్నుల భారం పెరుగుతుందని చెప్పారు. గతంలో ఎంసీహెచ్ ఉండేదని.. దాన్ని జీహెచ్ఎంసీగా మార్చారని.. అప్పట్లో కొన్ని గ్రామీణ ప్రాంతాలను మున్సిపాలిటీల్లో జోడించి, ఆ మున్సిపాలిటీలను మళ్లీ కలిపారని తెలిపారు. ఏడాది క్రితమే మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకొచ్చిన గ్రామీణ ప్రాంతాలను ఇప్పుడు జీహెచ్ఎంసీలో జోడించడం వల్ల ప్రజలకు మరింత నష్టం జరగనుందని ఆరోపించారు. గతంలో ఎంసీహెచ్ నుంచి జీహెచ్ఎంసీగా మార్చినప్పుడు, బంజారాహిల్స్‌లో ట్యాక్స్‌స్ట్రక్చర్ తక్కువగా ఉండగా, మల్కాజ్‌గిరిలో ఎక్కువ పన్నులు విధించారని.. జీహెచ్ఎంసీలో కొత్తగా కలిసిన ప్రాంతాల ప్రజలపై అధిక పన్నుల భారం పడిందన్నారు. ఇప్పుడు కూడా విలీనంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలపై ఇలాంటి పన్ను భారం మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే జీహెచ్ఎంసీలో నిధుల కొరత తీవ్రంగా ఉన్నదని.. మున్సిపాలిటీల్లో అభివృద్ధి లేదని.. విలీనం చేస్తే అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

*** విలీనం అయితే మున్సిపాలిటీల్లో అభివృద్ధి ఎలా?**

ప్రస్తుతం మున్సిపాలిటీల్లో అపరిశుభ్రత వాతావరణం నెలకొన్నది.. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్నదని.. డ్రైనేజ్ సమస్యలు, చెత్త నిర్వహణలో వైఫల్యం చెందారని రాంచందర్‌రావు ఆరోపించారు. అలాగే.. స్ట్రీట్ లైట్లు, వాటర్ వర్క్స్‌లో నిర్లక్ష్యం ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపాలిటీలు అభివృద్ధి చేయలేనప్పుడు జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం వల్ల పరిస్థితి ఎలా మెరుగుపడుతుందని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మహానగరంగా మార్చాలనే నిర్ణయంతో ఇక్కడ ఇప్పటికే ఉన్న 1.70 కోట్ల జనాభా 2 కోట్లకు పైగా పెరిగి, పరిపాలన పూర్తిగా క్లిష్టతరమవుతుందని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తుగ్లక్ పనులు చేసినట్లు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తున్నదని తెలిపారు.

# మాన్సూన్‌లో 'హైడ్రా' భరోసా...



* **ప్రజలను వరద ముప్పు నుంచి కాపాడిన ఎంఈటీ బృందాలకు కమిషనర్ రంగనాథ్ అభినందనలు**

హైదరాబాద్, నవంబర్ 28 (భారత శక్తి) : ఈ ఏడాది వర్షాకాలంలో అంచనాలను మించి వర్షాలు కురిసినా... నగర ప్రజలకు వరద భయం లేకుండా సేవలు అందించిన హైడ్రా-మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు (ఎంఈటీలు), డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారు అభినందించారు. జలవిహార్‌లో శుక్రవారం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ, వరుసగా 150 రోజులపాటు వర్షాకాల డ్యూటీల్లో పనిచేసిన బృందాలు అసాధారణమైన నిబద్ధతను ప్రదర్శించాయని పేర్కొన్నారు. "వర్షం ఎంత కురిసినా... ప్రజలు 'హైడ్రా ఉంది' అన్న భరోసాతో ఉండేలా మీరు పని చేశారు. సమస్య వచ్చినప్పుడే కాక, సమస్య వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి పనిచేయడం గొప్ప విషయం" అని కమిషనర్ రంగనాథ్ చెప్పారు. నాలాల పూడిక తొలగింపు - 3 వేలకుపైగా లారీలు ,ఈ ఏడాది తరచుగా నమోదైన క్లౌడ్‌బరస్ట్‌లు, అకస్మాత్తుగా కురిసిన భారీవానలు నగరాన్ని పలుచోట్ల ముంచెత్తే పరిస్థితి తీసుకొచ్చాయి. అయినప్పటికీ, ఎంఈటీలు, డీఆర్ఎఫ్, ఎస్ఎఫ్‌వోల్, మార్షల్స్ శ్రమతో నగరంలో పెద్దగా ఇబ్బందులు తలెత్తకపోయాయని కమిషనర్ వివరించారు. నాలాల్లో పూడిక తొలగింపులోనే 3 వేలకుపైగా లారీ బురదను తరలించడం... రేయింబవళ్లు పనిచేయడం నగర ప్రజల ప్రశంసలు అందుకుందని తెలిపారు. కాలనీలు నీటమునగకుండా, ప్రధాన రహదారులు నిలిచిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో ప్రజల రోజువారీ జీవనంపై వర్షాలు పెద్దగా ప్రభావం చూపలేదని ఆయన తెలిపారు.

* **ఇది ఒక్క డ్యూటీ కాదు... వ్యక్తిత్వ వికాసం కూడా**

మాన్సూన్ కాలంలో పనిచేసే సిబ్బంది శారీరకంగా మాత్రమే కాక మానసికంగా కూడా సిద్ధంగా ఉండేలా ఈ ఏడాది ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కమిషనర్ రంగనాథ్ చెప్పారు. ఆర్థిక క్రమశిక్షణ, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా సిబ్బంది జీవిత ప్రమాణాల మెరుగుదలకూ హైడ్రా చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిపుణులు వంగా రాజేంద్రప్రసాద్, ఎం.నర్సింగ్, చిల్లంచెట్టి గణేష్‌లను మెమెంటోలతో సత్కరించారు.

* **ఉత్తమ సేవలకు 30 మందికి అవార్డులు**

ఈ వర్షాకాలంలో అత్యుత్తమ పనితీరు చూపిన 30 మంది ఎంఈటీ సిబ్బందికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. శాలువాలతో సత్కరించిన కమిషనర్, "వర్షాలు ఎంత ఎక్కువైనా... మీ కష్టమే నగరాన్ని రక్షించింది. వచ్చే ఏడాది మరింత సన్నద్ధంగా ఉండేందుకు ఈ అనుభవం దోహదపడుతుంది" అన్నారు. అమీర్‌పేట, ప్యాట్నీ వంటి కీలక ప్రాంతాల్లో నాలాల పూడిక తొలగింపు, ఆక్రమణల నివారణ వల్ల 25కి పైగా కాలనీలకు వరద ముప్పు తొలగించగలిగామని కమిషనర్ చెప్పారు. డీఆర్ఎఫ్ బృందాలు చేసిన పనితీరు, ఆరోగ్య-భద్రత సూచనలను అడ్మిన్ ఎస్పీ ఆర్. సుదర్శన్ వివరించారు. పండుగలకైనా సెలవులు తీసుకోకుండా విధులు నిర్వర్తించిన సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

150 రోజుల హైడ్రా సేవలు -
శుభ్రపరిచినవి / సమస్యలు పరిష్కరించినవి
110,780

| | |
|---|---|
| నాలా పనులు | 10,102 |
| నీటిమునిగిన ప్రాంతాల్లో పరిష్కరించిన సమస్యలు | 8,830 |
| కల్వర్ట్ పనులు | 15,663 |
| ఇతర పనులు | 16,916 |
| మొత్తం పనులు | 162,291 |

ఈ వర్షాకాలం హైడ్రా యంత్రాంగం ప్రతిభ, పట్టుదల, ముందస్తు ప్రణాళికకు ప్రత్యక్ష సాక్ష్యమైంది. అధిక వర్షాలు, క్లిష్ట వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నగరాన్ని రక్షించడంలో ఎంఈటీలు, డీఆర్ఎఫ్ బృందాలు కీలక పాత్ర పోషించాయి. ఈ సేవలకు గుర్తింపుగా నిర్వహించిన అభినందన సభ సిబ్బందిలో ఉత్తేజాన్ని నింపింది.








## శ్రీ చైతన్య పాఠశాలలో
# ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

ఎల్బీనగర్, నవంబర్ 28 (భారత శక్తి): ఎల్బీనగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహిస్తున్న స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా నవంబర్ నెలలో ఫిట్ ఇండియా టీంతో ఉచిత వైద్య శిబిరంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఉచిత నేత్ర,దంత వైద్య పరీక్షలు, గోపిలత దంత వైద్యశాల, బీఎన్ ఆప్టికల్స్ నుండి విచ్చేసిన వైద్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఏ గంగాధర్, డాక్టర్ ఏ లక్ష్మి పద్మజా, డాక్టర్ ఏ శివాని, డాక్టర్ బి ఆనంద్, డాక్టర్ ఏ లక్ష్మణ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అమూల్యమైన సలహాలు సూచనలతో పాటుగా ఉచిత ఔషధాలను పంపిణీ చేశారు. ఎంతో ఉత్సాహభరితంగా సాగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో ఏజీఎం సతీష్. ఆర్ఐ రవీంద్రారెడ్డి. కోఆర్డినేటర్ పుల్లారావు. ప్రిన్సిపల్ ఉమా, రాధిక. కో ఐపీఎల్ ఇంచార్జ్ నాగరాజు. డీన్లు వెంకట్, అంజయ్య. ఎండి ఆనంద్. ఐపి ఎల్ ఇంచార్జ్ శ్రీధర్, సి బ్యాచ్ ఇన్చార్జిలు ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



**తల్లిదండ్రులు మందలించారని ఉరి వేసుకొని మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న వైనం. శుక్రవారం ఉదయం సమయంలో వి.మహేశ్వరి (17) తండ్రి రాములు, నివాసం మార్గదర్శి కాలనీ, కొత్తపేట తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందింది. ఆమె ఎలాంటి పని చేయడం లేదని తల్లిదండ్రులు మందలించిన కారణంగా ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా చైతన్యపురి పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.**

**ఎల్బీనగర్, నవంబర్ 28 (భారత శక్తి ):**

## దేశ చట్టసభలలో..
# మండల్ కమిషన్ సిఫారస్ 52 శాతం ఉండాల్సిందే..!

* **మరణ శాసనంగా మారిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలి.**
* **ఓబిసి ప్రజా వ్యతిరేక దేశ, రాష్ట్ర నాయకత్వాలను బహిష్కరించడమే!.**
* **మహనీయులకు సమర్పించే ఘన నివాళి!.**
* **కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు.**




ఎల్బీనగర్, నవంబర్ 28 (భారత శక్తి): నవంబర్ 28 శుక్రవారం రోజున హస్తినాపురం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే135వ వర్ధంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పలు ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. చెన్నోజు శ్రీనివాసులు మాట్లాడుతూ, దేశ చట్టసభలలో మండల కమిషన్ సిఫారస్ 52% ప్రాతినిధ్యం ఉండాల్సిందేనని బిజెపి రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో ఓబీసీలకు మరణ శాసనం రాసిందని దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత దశాబ్ద కాలంగా ఈ దేశ నాయకత్వం ఓబీసీ ప్రధానమంత్రి చేతిలో ఉన్న ప్రాతినిధ్యం లేని సమూహాలుగా ఓబీసీలు ఎందుకు కొనసాగుతున్నారని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం రాజ్యాంగాన్ని చేతపుచ్చుకొని దేశవ్యాప్త కులగణన కోసం ప్రచారం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో 56% ఓబీసీలను గుర్తించి న్యాయస్థానాలలో కొట్టుడుపోయే 42 శాతం జీవో జారీ చేసి ఓబీసీల ఎడల రాజ్యాంగ ద్రోహానికి పాల్పడిందని రేపటి నాడు దేశవ్యాప్త ఓబిసి ప్రజలకు ఏమి ఒరగబెట్టనుందని నిలదీశారు. బిఆర్ఎస్ గత పదేండ్ల నుండి మండల్ కమిషన్ సిఫారస్లు పక్కనపెట్టి రాజ్యాంగ వ్యతిరేక ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చిందని అందుకే దేశవ్యాప్త ఓబీసీ ప్రజలారా! గత చరిత్ర గుణపాఠం ద్వారా ఇకనైనా ఓబీసీ ప్రజావ్యతిరేక రాష్ట్ర, దేశ నాయకత్వాలను బహిష్కరించడమే మహాత్మ జ్యోతిబా పూలేకు సమర్పించే ఘన నివాళి అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది యదీశ్వర్, టిఎస్టిసిపి రాష్ట్ర అధ్యక్షులు ఏ.సంతోష్ కుమార్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి.రమేష్, తెలంగాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సాల్వాచారి, ఐహెచ్ఆర్ఓ అధ్యక్షులు రాణి, రత్నకుమారి,జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సరూర్ నగర్ లో ఘనంగా జ్యోతిరావు బాపూలే వర్ధంతి



ఎల్బీనగర్, నవంబర్ 28 (భారత శక్తి): భారతదేశంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన జ్యోతిరావు బాపూలే చరిత్రను భారతదేశం చిరస్థాయిగా గుర్తుంచుకుంటుందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సరూర్నగర్ పట్టణంలోని జ్యోతిరావు బాపూలే వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి మల్ రెడ్డి రాంరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో జ్యోతిరావు పూలే విగ్రహ వ్యవస్థాపకులు ఆకుల అరవింద్ కుమార్, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, కోటగిరి శ్రీనివాస్ గౌడ్, కందికంటి ప్రేమ్ నాథ్ గౌడ్, పారుపల్లి దయాకర్ రెడ్డి,నల్లంకి ధనరాజ్ గౌడ్,జక్కుల శ్రీశైలం యాదవ్,బోయిన శంకర్ యాదవ్, చిక్కుల శివప్రసాద్, కందికంటి శ్రీధర్ గౌడ్,చింతకింది రంజిత్ కుమార్,ఇమ్రాన్ అలీ, మంచినీళ్ల సుదర్శన్ ముదిరాజ్, కడారి యాదయ్య యాదవ్, శౌకత్ అలీ లతోపాటు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే కి నివాళులు అర్పించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 28 (భారత శక్తి) : హయత్ నగర్: జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం నాడు స్థానిక విగ్రహానికి పూలమాలలు ధరించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు జీవితాంతం సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ మరియు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం క్రూరంగా పోరాడిన మహానుభావుడు అని పేర్కొన్నారు. పూలే గారి ఆలోచనలు నేటి తర్వాతి తరాలకు మార్గదర్శకం కాగా, ప్రతి పౌరుడు ఆయన చూపిన సమాన హక్కుల మార్గంలో నడుస్తేనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలోని అసమానతలు తొలగించాలంటే పూలే గారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం అత్యవసరమని, ప్రజలందరూ ఆయనకు తగిన గౌరవం చూపుతూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, దళిత నాయకులు ఎర్ర రవీందర్, పారంద స్వామి, బీజేపీ జిల్లా SC మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు గోవిందా చారి, ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు ఈ. నర్సింహా, శక్తి సింగ్, అరుణ్, బీజేవైఎం నాయకులు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.